RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 340 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 05-04-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


### నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

ఆస్తినీయదెపుడు నాత్మీయులను సుమ్ము
సమత మమత మెలుగ సంపదవియె
కలిమికన్న జూడ కలిసియుండుట మిన్న
విజయలక్ష్మి వాక్కు వినుర నరుడ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు, కవి


విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.


# పాక్‌కు షాకిచ్చిన యూఏఈ..



- వెంటనే అప్పు తీర్చాలని అల్టిమేటం..
- 3. 5 బిలియన్ డాలర్ల అప్పు కట్టాల్సిన పరిస్థితి
- 30 ఏళ్ల అప్పు తీర్చబోతున్న పాక్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో పాకిస్తాన్‌కు యూఏఈ షాకిచ్చింది. తమ దగ్గర తీసుకున్న అప్పును పూర్తిగా, అది కూడా వెంటనే చెల్లించాలని కోరింది. దీంతో ఈ నెలలోనే యూఏఈ అప్పు తీర్చేందుకు పాక్ సిద్ధమైంది. మొత్తం 3.5 బిలియన్ డాలర్ల అప్పును యూఏఈకి పాకిస్తాన్ ఈ నెలలోనే చెల్లించబోతుంది. ఒకవైపు అంతర్జాతీయ రిజర్వ్ తక్కువగా ఉన్నా, మరోవైపు ఐఎంఎఫ్ నుంచి ఒత్తిడి ఉన్నా.. పాక్ తప్పనిసరి పరిస్థితుల్లో అప్పు

-మిగతా 2 లో

# సైన్యం కోసం కంపెనీల బాటకు రష్యా!

- ఉక్రెయిన్‌తో యుద్ధంలో 3.2 లక్షల మంది జవాన్ల నష్టం
- సైన్యానికి ఉద్యోగులను ఇవ్వాలని సంస్థలకు రష్యా ఆదేశం!



న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
ఉక్రెయిన్‌తో నాలుగేండ్లుగా సాగుతున్న యుద్ధంలో 3.5 లక్షల మంది సైనికులను కోల్పోవడం రష్యాకు భారీ నష్టాన్ని మిగిల్చింది. దీంతో సైన్యం కోసం రహస్య నియామకాలకు రష్యన్ కంపెనీలు కేంద్రంగా మారాయి. కాంట్రాక్ట్ సైనిక సేవ కోసం అభ్యర్థుల జాబితాలను రూపొందించే ప్రక్రియలో 150 కంటే ఎక్కువ మంది

-మిగతా 2 లో

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

- సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు
- కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



తిరువనంతపురం,
జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని

-మిగతా 2 లో

# బాసర అభివృద్ధికి రూ.225 కోట్లు

### బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

- రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి
- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు
- ఆయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి
- ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలి
- ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన
- అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ. 225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

-మిగతా 2 లో





# సమీర్ రిజ్వీ విధ్వంసం..

- ముంబైని చిత్తుగా ఓడించిన ఢిల్లీ..!
- 6 వికెట్ల తేడాతో ముంబైపై గెలుపు
- వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విజయం

న్యూఢిల్లీ ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
ఢిల్లీ జట్టును సమీర్ రిజ్వి మరోసారి ఆదుకున్నాడు. మొదటి మ్యాచ్‌లో లక్నోతో జరిగిన మ్యాచ్‌లో 70 పరుగులు చేసి అజయంగా నిలిచి జట్టును గెలిపించిన రిజ్వి.. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 90 (7 ఫోర్లు, 7 సిక్సులు) పరుగులు చేసి జట్టుకు రెండో విజయాన్ని అందించాడు. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఢిల్లీకి 163 పరుగుల టార్గెట్‌ను సెట్ చేసింది. 18.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి టార్గెట్‌ను ఫినిష్ చేసింది ఢిల్లీ. ఛేజింగ్‌లో ఢిల్లీకి మొదట్లోనే పెద్ద షాక్ తగిలింది. ఓపెనర్ కేఎల్ రాహుల్ (1), నితీష్ రానా (0) తక్కువ పరుగులకే ఔట్ అయ్యారు. దీంతో రిజ్వి,

-మిగతా 2 లో



# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

- బావిలోకి దూసుకెళ్లిన కారు
- ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి

ముంబై,
మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళ్తుండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం

-మిగతా 2 లో



# అమెరికాకు చావు దెబ్బ!

- అయినా ఆడంబర ప్రకటనలు ఆపని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- పశ్చిమాసియా యుద్ధంలో అగ్ర రాజ్యానికి భారీ ఆర్థిక నష్టం
- ఒకే రోజు రెండు విమానాలు, రెండు హెలికాప్టర్ల కూల్చివేత
- గత 20 ఏండ్ల కాలంలో ఆ దేశానికి ఇదే భారీ ఎదురు దెబ్బ

2 లో

### పెట్రోల్ పై రూ.80 తగ్గింపు ... ఎక్కడంటే...



2 లో


# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

- బాస్‌ల పేరుతో హానికరమైన మెయిల్స్
- అప్రమత్తంగా ఉండాలని సిపి సజ్జన్నార్ హెచ్చరిక



హైదరాబాద్,
వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. సంస్థల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూటర్లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతూ

-మిగతా 2 లో



# రేపటి నుంచి హెల్త్ వీక్

- వారం పాటు విస్తృతంగా కార్యక్రమాలు
- 6న నెక్లెస్ రోడ్డులో ఈట్ రైట్ వాక్.. నేచురోపతిలో మిల్లెట్ మేళా
- ఈ 7న 871 మంది డాక్టర్లకు నియామక పత్రాలు
- అదేరోజు క్యాన్సర్ రిజిస్ట్రీ ప్రారంభించనున్న మంత్రి
- ఎల్ఐఎన్ఏసీ సేవలు నిమ్స్‌లో అందుబాటులోకి:
- ఉన్నతాధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ దిశానిర్దేశం

హైదరాబాద్
ప్రజాపాలనలో భాగంగా ఆరో తేదీ నుంచి 11 వరకు హెల్త్ వీక్ నిర్వహించనున్నారు. ఆరోతేదీన సేఫ్టీఫోకస్ డేగా గుర్తించి ఆరోజు ఉదయం 6.30 గంటలకు హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో ఈట్ రైట్ వాక్ చేపట్టనున్నారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి నేచురోపతి ఆస్పత్రిలో 40 స్టాళ్లతో మిల్లెట్ మేళా ఏర్పాటు చేయనున్నారు. ఆ కార్యక్రమంలో ఫుడ్ హ్యాండ్లర్లకు శిక్షణ, స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులకు సర్టిఫికెట్ల పంపిణీ, హైజీన్ రేటింగ్ సర్టిఫికెట్ల పంపిణీ చేపట్టనున్నారు. జిల్లాల్లో కూడా ఉదయం ఈట్ రైట్ వాక్‌లు, మధ్యాహ్నం ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళాలు నిర్వహించనున్నారు. ఏడో తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

-మిగతా 2 లో

# కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ ఘరూ

### ప్రభుత్వ అరాచకాలపై ప్రజాస్వామ్య జయకేతనం

- క్యాతనపల్లి విజయంలో మిత్రపక్షమైన సీపీఐ కనబరిచిన పోరాట పటిమ ఎంతో స్ఫూర్తిదాయకం
- కేవలం రెండున్నరేండ్ల పాలనలోనే పీకల్లోతు ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్
- క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం మున్సిపాల్టీల్లో విజయంపై కేటీఆర్ హర్షం



హైదరాబాద్ ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
కాంగ్రెస్ అరాచకాలను ఓడించి ప్రజాస్వామ్య జయకేతనం ఎగురవేశామని బీఆర్ఎస్ వర్కింగ్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) తెలిపారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాల్టీ చైర్మెన్ పీఠాలను గెలవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న

-మిగతా 2 లో

## పాక్‌కు షాకిచ్చిన యూఏఈ..

మొదటి తరువాయి

తీర్చేయబోతుంది.ప్రస్తుతం ఇరాన్ యుద్ధం కారణంగా యూఏఈ కూడా ఆర్థిక సమస్యల్ని ఎదుర్కొంటుంది. దీంతో తమ బాకీ చెల్లించాలని పాక్‌ను కోరింది. దీనికి పాకిస్తాన్ కూడా అంగీకరించింది. ఈ నెల 11న 450 మిలియన్ డాలర్లు, 17న 2 బిలియన్ డాలర్లు, 23న బిలియన్ డాలర్లను పాక్ చెల్లించేందుకు అంగీకరించింది. సెంట్రల్ బ్యాంకుకు చెందిన 16.4 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వల నుంచి ఈ నిధులను పాక్ చెల్లించబోతుంది. ఈ అప్పుల్లో మూడు దశాబ్దాల నాటి అప్పు కూడా ఉండటం విశేషం. 1996-97లో పాకిస్తాన్ 450 మిలియన్ డాలర్లను అప్పుగా తీసుకుంది. అప్పట్లో ఒక సంవత్సర కాల పరిమితితో ఈ అప్పు తీసుకుంది. అయితే, ఇంతవరకు చెల్లించలేదు. ఈసారి మాత్రం చెల్లించబోతుంది. నిజానికి పాకిస్తాన్‌కు ఇచ్చిన అప్పు కాల పరిమితిని పొడిగించాలని ఇటీవల యూఏఈ నిర్ణయించింది. దీనిపై ఇంకా సంప్రదింపులు జరుగుతున్నాయి. కానీ, ఈలోగానే ఇరాన్ యుద్ధం ప్రారంభమవ్వడంతో యూఏఈ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. డబ్బులు చెల్లించాలని పాక్‌ను కోరింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పాకిస్తాన్‌కు యూఏఈ సహా అమెరికా, చైనా, సౌదీ అరేబియా వంటి దేశాలు సహాయం అందిస్తున్నాయి. ఐఎంఎఫ్ నుంచి పాకిస్తాన్‌కు నిధులు అందేలా చూస్తున్నాయి. ఆయ దేశాలు కూడా అప్పులు ఇస్తున్నాయి.

## సైన్యం కోసం కంపెనీల బాటకు రష్యా!

మొదటి తరువాయి

ఉద్యోగులు ఉన్న సంస్థలను రష్యా అన్వేషించడం ప్రారంభించింది. ర్యాజాన్ ప్రాంతంలో ప్రైవేట్, ప్రభుత్వ యాజమాన్యంలోని కంపెనీలు ఉద్యోగులను నామినేట్ చేయాలని ఆదేశిస్తూ అక్కడి గవర్నర్ పావెల్ మల్కోవ్ ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు.ఈ ఉత్తర్వు ప్రకారం అవసరమైన అభ్యర్థుల సంఖ్య కంపెనీ పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. 150 నుండి 300 మంది ఉద్యోగులు ఉన్న కంపెనీలు కనీసం ఇద్దరు అభ్యర్థులను, 300 నుండి 500 మంది ఉన్న కంపెనీలు ముగ్గురు అభ్యర్థులను, 500 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న కంపెనీలు ఐదుగురు అభ్యర్థులను నామినేట్ చేయాలని ఆయన ఆదేశించారు. వాస్తవానికి ఇది యజమానులపై ఒక కొత్త రకమైన ఒత్తిడిని సృష్టించనున్నది. దీనికి కారణం వారు కూడా ఇప్పుడు నియామక వ్యవస్థలో భాగం కావడం. ఇది అధికారిక ప్రకటన లేకుండా రహస్యంగా సమీకరణ జరిపేందుకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుంది. రష్యా అధికారికంగా మరో విడత సైన్య సమీకరణను ప్రకటించనప్పటికీ అధికారులు సైన్యాన్ని తిరిగి నింపడానికి ప్రత్యామ్నాయ పద్ధతులను ఉపయోగిస్తున్నారు. వీటిలో ఆర్థిక ప్రోత్సాహకాలు, ఖైదీలను నియమించుకోవడం, విదేశీ నియామకాలు, ఇప్పుడు వ్యాపార సంస్థల ద్వారా ఒత్తిడి తేవడం వంటివి ఉన్నాయి. ఈ కొత్త విధానంతో స్వచ్ఛంద సేవకు క్రమంగా మంగళం పాడుతున్నట్లు అర్థమవుతున్నది. ఈ ఉత్తర్వులో తమ ఆదేశాలను పాటించని కంపెనీలపై విధించే శిక్షలను స్పష్టంగా పేర్కొనలేదు. కాని ప్రభుత్వ ఆదేశాలను అడ్డుకునే కంపెనీలకు ప్రస్తుత చట్టం ప్రకారం 10 లక్షల రూబుల్స్(12,300 డాలర్లు) వరకు జరిమానాలు విధించవచ్చు. ర్యాజాన్ ప్రాంత గవర్నర్ పావెల్ మల్కోవ్ సంతకం చేసిన ఈ ఆదేశం ప్రకారం యాజమాన్య స్వరూపంతో సంబంధం లేకుండా సంస్థలు సెప్టెంబర్ 20 లోగా నియామకాల కోటాలను నిర్ధారించాలని నిర్దేశిస్తున్నది.

## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

మొదటి తరువాయి

యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ధి పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్టాల్లో్ మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు.

## మహిరాష్ట్రలో ఘోర ప్రమాదం

మొదటి తరువాయి

రాత్రి జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేరకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో 8 మృతదేహాలు ఉన్నాయి. కారు నుంచి బయటపడిన మరో బాలిక మృతదేహాన్ని గజ ఈతగాళ్లు వెతికి వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సమయంలో సునీల్ దత్తాత్రేయ దర్గుడే కారు నడుపుతున్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు పిల్లలు 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు వారేని తెలిపారు. ఆ ఆరుగురిలో ఒకరు బాలుడు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు చెప్పారు.ద

## రేపటి నుంచి హెల్త్ వీక్

మొదటి తరువాయి

ఉన్న సంగతి తెలిసిందే. క్యాన్సర్ రోగులకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకుగానూ నిమ్స్‌లో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎల్ఐఎన్ఏసీ యంత్రాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ ప్రారంభించనున్నారు. అనంతరం రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. ఆ కార్యక్రమంలో తెలంగాణ క్యాన్సర్ రిజిస్ట్రీ ప్రారంభం, ట్రామా కేర్ పాలసీ, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ పోర్టల్, పీసీఅండ్ పీఎన్‌డీజీ, ఏఆర్‌టీ సరోగసీ పోర్టల్స్‌ను ప్రారంభించనున్నారు. ఉత్తమ వైద్య సేవలు అందించిన వారికి అవార్డుల ప్రదానం వంటి కార్యక్రమాలు ఉంటాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులకు ఎంపికైన 871 మంది డాక్టర్లకు మంత్రి నియామక పత్రాలు అందజేయనున్నారు. అనంతరం, ఎర్రగడ్డలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ భవనాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభిస్తారు.8న సేఫ్ మదర్ డే పేరుతో హైదరాబాద్‌లోని బోయిగూడలోని మిడ్‌వైఫరీ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నారు. జిల్లాల్లో ఏఎన్‌సీ పరీక్షలు, హైరిస్క్ కేసుల గుర్తింపు, ప్రసూతి సేవలపై వర్క్‌షాప్‌ల నిర్వాహణ, గ్రామస్థాయిలో మహిళలకు అవగాహన కల్పించనున్నారు. ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు 9న హైదరాబాద్‌లో రెడ్ రన్, జిల్లాల్లో అవగాహన ర్యాలీలు చేపడతారు.

# సమీర్ రిజ్వీ విధ్వంసం..

మొదటి తరువాయి

నిస్సంకా 44 (6 ఫోర్లు, 1 సిక్స్) స్కోర్ బోర్డును పరుగులు పెట్టించే బాధ్యతను తమపై వేసుకున్నారు. వీరిద్దరు కలిసి 67 పరుగుల పార్ట్‌నర్షిప్ నెలకొల్పారు. నిస్సంకా ఔట్ అయిన తర్వాత.. రిజ్వీ మరింత దూకుడుగా ఆడాడు. దీంతో ఓడిపోతుందా అనే సందేహం నుంచి ఈజీగా చేజింగ్ చేసే దిశకు రిజ్వీ మ్యాచ్‌ను మలుపుతిప్పేశాడు. ముంబై బౌలర్లలో సాంట్నర్, కార్బన్ బాష్, దీపక్ చాహర్ చెరో వికెట్ పడగొట్టారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ముంబై.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 162 పరుగులు సాధించింది. సూర్యకుమార్ యాదవ్ 51 (3 ఫోర్లు, 2 సిక్సులు), రోహిత్ శర్మ 35 (5 ఫోర్లు, 1 సిక్సు) మినహా మిగతా బ్యాటర్లంతా చేతులెత్తేశారు. యువ పేసర్ ముఖేష్ కుమార్ ఆరంభంలోనే ర్యాన్ రిక్కల్‌టన్ (9), తిలక్ వర్మ (0) వికెట్లను పడగొట్టాడు. ఆ తర్వాత రోహిత్ శర్మతో కలిసి కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జట్టు స్కోర్ బోర్డును పరుగులు పెట్టించే ప్రయత్నం చేశారు. కానీ అక్షర్ పటేల్ వీరిద్దరి పార్ట్‌నర్షిప్‌కు బ్రేక్ వేశాడు. రోహిత్‌ను 10వ ఓవర్‌లో పెవీలియన్‌కు పంపాడు. ఈ




పిచ్ పై పటిష్టమైన ముంబై ఇండియన్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి కేవలం 162 పరుగులు మాత్రమే చేసింది. ఢిల్లీ బౌలర్లు మొదట్నుంచీ కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్ తో బౌలింగ్ చేశారు. క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ముంబై ఇండియన్స్ బ్యాటర్లు భారీ స్కోరు చేయకుండా అడ్డుకోవడంలో సక్సెస్ అయ్యారు.ముంబై ఇండియన్స్ తరఫున కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ హాఫ్ సెంచరీ సాధించాడు. సూర్య 36 బంతుల్లో 51 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ లో 3 ఫోర్లు, రెండు సిక్సర్లు వచ్చాయి. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 26 బంతుల్లో 35 పరుగులు చేశాడు. ఢిల్లీ జట్టు ఐదుగురు బౌలర్లు వికెట్లు తీశారు. 18 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన దశలో మరో ఓపెనర్ రోహిత్ శర్మకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జత కలిశాడు. వీరిద్దరూ ఆచితూచి ఆడూతు చెత్త బంతులను బౌండరీలకు తరలించారు. వీరిద్దరి మధ్య 53 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. రోహిత్ శర్మ 26 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 35 పరుగులు చేశాక అక్షర్ పటేల్ బౌలింగ్ లో ఔటయ్యాడు. మరోవైపు సూర్యకుమార్ 36 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 51 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడాడు. లుంగి ఎంగిడి బౌలింగ్ లో వికెట్ల ముందు దొరికిపోయాడు.

## బాసర అభివృద్ధికి రూ.225 కోట్లు

మొదటి తరువాయి

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# అమెరికాకు చావు దెబ్బ!..

**-అయినా ఆడంబర ప్రకటనలు ఆపని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**
**-పశ్చిమాసియా యుద్ధంలో అగ్ర రాజ్యానికి భారీ ఆర్థిక నష్టం**
**-ఒకే రోజు రెండు విమానాలు, రెండు హెలికాప్టర్ల కూల్చివేత**
**-గత 20 ఏండ్ల కాలంలో ఆ దేశానికి ఇదే భారీ ఎదురు దెబ్బ**

వాషింగ్టన్: ఎన్నో యుద్ధాలు చేసిన అనుభవం ఉన్న అగ్ర రాజ్యం అమెరికాకు ఇరాన్‌తో జరిగిన పశ్చిమాసియా యుద్ధంలో మాత్రం చావు దెబ్బ తగిలింది! ప్రాణ నష్టం పెద్దగా లేకపోయినప్పటికీ, ఆ దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అతి పెద్ద ఆర్థిక, ఆయు ధ నష్టం సంభవించింది. ఈ యుద్ధంలో ఆరేడు శక్తిమంతమైన విమానాలు, రాడార్లను కోల్పోయిన అమెరికాడ శుక్రవారం తాజాగా మరో రెండు యుద్ధ విమానాలను కోల్పోయింది. అలాగే ఆ దేశానికి చెందిన రెండు బ్లాక్‌హాక్ హెలికాప్టర్లను ఇరాన్ కూల్చివేసింది. అమెరికా విమాన వాహక నౌకకు కూడా నష్టం కలిగించింది. మొత్తం మీద అమెరికాకు రూ.వేల కోట్ల నష్టం ఏర్పడింది. అసలు ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా చేసిన వ్యూహరచన పూర్తిగా విఫలమైందని యుద్ధ నిపుణులు అంటున్నారు. ఎప్పుడూ ఇరాన్ పాలనను మార్చుదామనే అమెరికా లక్ష్యంగా పెట్టుకుంది



తప్ప, హెర్ముజ్ జల సంధిని ఇరాన్ ఆధీనంలోకి తీసుకొంటుందని, గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు చేస్తుందని యూఎస్ అస్సలు ఊహించలేదని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఇజ్రాయెల్ ఒత్తిడితో యుద్ధంలోకి ఆదరా బాదరాగా అడుగుపెట్టిన అమెరికాకు ఇప్పుడు యుద్ధం నుంచి బయటపడే 'ఎగ్జిట్ ప్లాన్' లేక ఎంగిలిలో పడ్డ ఈగలా గిలగిలా కొట్టుకుంటున్నది. అయినప్పటికీ ఆడంబర ప్రకటనలు చేస్తూ తన బెదిరింపులతో శత్రు దేశానికి లొంగదీసుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. 'ఇరాన్‌ను అమెరికా ఓడించి పూర్తిగా నాశనం చేసింది. పనిని పూర్తి చేయబోతున్నాం. ఈ పనిని మేం అత్యంత వేగంగా ముగించబోతున్నాం' అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన రెండు రోజులకే అగ్రరాజ్యానికి భారీ దెబ్బ తగలడం విశేషం.

ఇది యుద్ధం: ట్రంప్

తమ విమానం కూల్చివేత, సెర్చ్ ఆపరేషన్ గురించి చర్చించడానికి వ్యాఖ్యానించడానికి అమెరికా అధ్యక్షుడు తిరస్కరించారు. ఎన్‌బీసీ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జరిగిన ఘటనలు ఇరాన్‌తో చర్చలకు ఆటంకం కావని అంటూ 'ఇది యుద్ధం' అని వ్యాఖ్యానించారు. మరోవైపు యూఎస్‌కు చెందిన ఏ-10 విమానాన్ని పర్షియన్ గల్ఫ్‌లో తమ రక్షణ దళాలు కూల్చివేశాయని ఇరాన్ ప్రకటించింది. అయితే ఈ విమానం కూలిపోయిందా, లేక కూల్చివేశారా అన్న విషయంపై స్పష్టత లేదని పేరు తెలపడానికి ఇష్టపడని ఒక యూఎస్ అధికారి పేర్కొన్నారు. అలాగే అది ఎక్కడ కూలింది, అందులోని సిబ్బంది పరిస్థితిపై కూడా సమాచారం లేదని అన్నారు. కాగా, ఒక వైపు ఇరాన్ నావిక, వైమానిక దళాలను పూర్తిగా ధ్వంసం చేసామంటూ అగ్రరాజ్యం ప్రకటిస్తుండగా శుక్రవారం ఇరాన్ అటు అమెరికా విమానాలపై ఇటు గల్ఫ్‌లోని చమురు శుద్ధి క్షేత్రంపై దాడులు చేయడమే కాక, ఇజ్రాయెల్‌లోని మొస్సాద్ హెడ్ క్వార్టర్స్‌ను ధ్వం సం చేయడం అందరినీ ఆశ్చర్యపరుస్తున్నది.

## సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

అక్రమాలకు తెరలేపుతున్నారని చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ ఓ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. సిస్టమ్ నియంత్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచక్యంగా వినియోగిస్తున్నారని సీపీ తెలిపారు. సీఈఓ లేదా సీఎఫ్ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందేశాలను పంపిస్తూ నమ్మిస్తున్నారని వెల్లడించారు. తాము అత్యవసర సమావేశంలో ఉన్నామని, ఫోన్ ఎత్తడం వీలుపడదని చెబుతూ కోట్లాది రూపాయలు కాజేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలతో తక్షణమే తమ ఖాతాలకు డబ్బును బదిలీ చేయించుకుంటున్నారని చెప్పారు. పై అధికారుల నంబర్ల నుంచే సందేశాలు వస్తుండటంతో అకౌంటెంట్లు కూడా నిజమేనని నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రతి కంపెనీ కూడా ఇటువంటి సైబర్ దాడుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్‌లో పై అధికారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థనలను గుడ్డిగా నమ్మకూడదని పేర్కొన్నారు. వెంటనే అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఆ సందేశం నిజమేనా కాదా అని ధృవీకరించుకోవాలని చెప్పారు. ఆఫీసు సిస్టమ్స్‌లో నాణ్యమైన ÷ర్వాల్స్, యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లను నిరంతరం అప్‌డేట్ చేసి ఉంచాలని అన్నారు. వాట్సాప్ వెబ్ వాడిన ప్రతిసారి తప్పకుండా లాగౌట్ చేయడం మర్చిపోవద్దని తెలిపారు. సాంకేతిక భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఇటువంటి దాడులను ఎదుర్కోగలమని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సజ్జనర్ చెప్పారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని వివరించారు.

## కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ షురూ

మొదటి తరువాయి

అరాచకాలను ఎదిరించి, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సాధించిన ఘనవిజయాన్ని "ప్రజాస్వామ్య జయకేతనం"గా అభివర్ణించారు. ఆ మున్సిపాలిటీల చైర్మెన్, వైస్ చైర్మెన్లుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, పార్టీ యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ (బంటి)తోపాటు, పార్టీ శ్రేణులకు ప్రత్యేక అభినందనలు ప్రకటించారు. అడ్డదారుల్లో మున్సిపాల్టీలను దక్కించుకోవడానికి కాంగ్రెస్ ఎన్ని ప్రలోభాలు పెట్టినా, ఒత్తిళ్లు తెచ్చినా వేటికీ లొంగకుండా, మొక్కవోని దీక్షతో ఒక్క తాటిపై నిలిచిన కౌన్సిలర్ల ధైర్యానికి ఆయన సెల్యూట్ చేశారు. క్యాతనపల్లి విజయంలో మిత్రపక్షమైన సీపీఐ కనబరిచిన పోరాట పటిమ ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. రాష్ట్రంలో అణచివేతకు, బెదిరింపులకు, అవినీతి అక్రమాలకు తావులేదని ఈ ఎన్నికల తీర్పు స్పష్టంగా తేల్చి చెప్పిందని విమర్శించారు. కేవలం రెండున్నరేండ్ల పాలనలోనే పీకల్లోతు ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్‌డౌన్ మొదలైందనీ, మున్సిపల్, పంచాయతీ ఎన్నికల ఫలితాలు చాటిచెప్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టించిన గులాబీ జెండా సైనికులను పార్టీ ఎప్పటికీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ విజయాలు అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అడుగడుగునా విధ్వంసం చేస్తున్న రేవంత్‌రెడ్డి సర్కారుకు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

## పెట్రోల్ పై రూ.80 తగ్గింపు ... ఎక్కడంటే...

న్యూఢిల్లీ, పశ్చిమాసియా ఘర్షణలు పలు దేశాల్లో ఇంధన సంక్షోభానికి దారితీస్తున్నాయి. దాంతో ఆయా దేశాలు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలు పెంచుతుండటంతో సామాన్యులపై భారం పడుతోంది. ఇప్పటికే ఆర్థిక సమస్యలతో సతమతమవుతోన్న పాకిస్థాన్.. చమురు ధరలు పెంచి విమర్శల పాలైంది. దాంతో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ ధరను 80 పాకిస్థానీ రూపాయలు తగ్గిస్తూ రాత్రికి రాత్రే షరీఫ్ ప్రకటన చేయాల్సి వచ్చింది.

## ప్రపంచ శాంతి కోసం
# యుద్ధ వ్యతిరేక సదస్సు



**షాద్‌నగర్, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయిల్ దాడులను వ్యతిరేకిస్తూ, ప్రపంచ శాంతి కోసం మహబూబ్‌నగర్ జిల్లాలో జరగనున్న యుద్ధ వ్యతిరేక సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం షాద్‌నగర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విడుదల చేశారు. నాయకులు మాట్లాడుతూ, అమెరికా--ఇజ్రాయిల్ దేశాలు వనరుల దోపిడీ కోసం పాఠశాలలు, ఆసుపత్రులు, జనావాసాలపై దాడులు చేస్తున్నాయని, యుద్ధాన్ని సరదా క్రీడలాగా భావిస్తున్నాయని విమర్శించారు. పాలస్తీనా మీద హింసాకాండకు అమెరికా మద్దతు ఇస్తోందని, ఇప్పుడు ఇరాన్‌పై దాడి ప్రారంభించిందని పేర్కొన్నారు. రష్యా--ఉక్రెయిన్ యుద్ధంతో పాటు ఈ యుద్ధోన్మాద దేశాలు ప్రపంచాన్ని బీభత్స పరిణామాల వైపు నెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం ఈ యుద్ధాలను ఖండించకపోవడం, నిలువరించే కృషి చేయకపోవడం పట్ల ప్రశ్నలు లేవనెత్తారు. యుద్ధ ప్రభావం ప్రపంచ ప్రజలపై ఏవిధంగా ఉంటుందో చర్చించేందుకు మహబూబ్‌నగర్‌లో జరిగే సదస్సుకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్ "ఇరాన్--భారత సంబంధాలు చారిత్రక పరిశీలన", స్కైబాబ్ "ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయిల్ యుద్ధం రాజకీయ--ఆర్థిక నేపథ్యం", ప్రొఫెసర్ విజయ్ "సామాజిక సంబంధాలపై యుద్ధ ప్రభావం", రాఘవచారి "యుద్ధం ఆర్థిక పర్యవసనాలు--భవిష్యత్తు" అంశాలపై ప్రసంగించనున్నారు. కరపత్రాల విడుదల కార్యక్రమంలో టీజీ శ్రీనివాస్, రవీంద్రనాథ్, నర్సింలు, బిజిలి సత్యం, వలిగే కృష్ణ, తిరుమలయ్య, మిద్దెల సత్యనారాయణ, ఈశ్వర్, బాలయ్య, కృష్ణయ్య, కురుమూర్తి తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి టెక్నో స్కూల్‌లో వైభవంగా గ్రాడ్యుయేషన్ డే




**మిర్యాలగూడ, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు ప్రాంతంలో ఉన్న శ్రీ సాయి టెక్నో స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి విద్యార్థులకు సర్టిఫికెట్లు బహుకరించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, నాయకులు గుడిపాటి నవీన్, మేడ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**మర్రిగూడ, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మర్రిగూడ మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు రూ. 30.13 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందని పేర్కొన్నారు. నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ నిధులు కీలకమని అన్నారు. కార్యక్రమంలో పలు గ్రామ పంచాయతీల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజకీయాల్లో కొత్త శకం

**-- ఏప్రిల్ 25న పార్టీ ఆవిర్భావం**
**- శంకర్‌పల్లిలో పార్టీ ఆవిర్భావ ప్రకటన పోస్టర్ ఆవిష్కరణ**



**శంకర్‌పల్లి, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాజకీయాల్లో కొత్త శకం ఆరంభమవుతోందని నాయకులు ప్రకటించారు. ఈనెల 25న మేడ్చల్‌లోని అద్వయ కన్వెన్షన్లో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావ సభ జరగనుంది. శంకర్‌పల్లి మండల కేంద్రంలో జరిగిన సమీక్షా సమావేశంలో పార్టీ ఆవిర్భావ ప్రకటన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కె. శివశంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ అస్తిత్వమే జెండాగా, సామాజిక న్యాయమే అజెండాగా ఈ పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రజా గొంతుక కవితక్క నాయకత్వంలో ఈ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదగనుందని పేర్కొన్నారు. మహిళల చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు ఉందని, యువత--మహిళలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జి. ప్రశాంత్ గౌడ్, సయ్యద్ ఇల్యాస్, నరేష్ గౌడ్, అనుదీప్ రెడ్డి, శ్రీకాంత్, కిషోర్, భాస్కర్ రెడ్డి, మణిదీప్, గణేష్, గౌతమ్ రెడ్డి, వంశీ, గిరి, శెట్టి రాజు, రాయగంటి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ ద్వారా ఉద్యోగుల సర్వీసు రికార్డులు తెలుసుకోవచ్చు

**- రాష్ట్ర ఆర్టీఐఏయస్ అధ్యక్షుడు డా. కొర్ర, కిషన్ నాయక్**



డా.,, కొర్ర. కిషన్ నాయక్
RTIAS రాష్ట్ర అధ్యక్షులు
ఫోన్ నెం 9885122005

**హైదరాబాద్, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ --2005) ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు పుస్తక వివరాలను పొందవచ్చని రాష్ట్ర ఆర్టీఐఏయస్ అధ్యక్షుడు డా. కొర్ర. కిషన్ నాయక్ తెలిపారు. 2013లో కేంద్ర సమాచార కమిషన్ ఇచ్చిన తీర్పు ఆధారంగా సర్వీసు పుస్తకం రహస్య పత్రం కాదని స్పష్టం చేశారు. ఉద్యోగి విద్యార్హతలు, నియామకాలు, పదోన్నతులు, బదిలీలు, క్రమశిక్షణ చర్యలు వంటి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. సర్వీసు పుస్తకంలో ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా వంటి వ్యక్తిగత వివరాలను మాత్రమే మరుగుపరిచి మిగిలిన సమాచారాన్ని ఇవ్వవచ్చని తెలిపారు. అవినీతి ఆరోపణలు, అక్రమ నియామకాలు వెలుగులోకి రావడంలో సర్వీసు రికార్డులు కీలకమని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం తమ ఉద్యోగుల వివరాలను స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన బాధ్యత ఉందని, పాత నిబంధనలను సాకుగా చూపి సమాచారం ఆపడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఆర్టీఐ వినియోగించుకోవాలని, దరఖాస్తులో పారదర్శకత కోసం సమాచారం కోరుతున్నామని పేర్కొంటే మరింత బలంగా ఉంటుందని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం సంప్రదించవలసిన నంబర్: 9885122005.

## మానవత్వానికి నిదర్శనంగా చలివేంద్రం



**షాద్‌నగర్, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీజేపీ జిల్లా నాయకుడు శ్రీనివాస్ చారి షాద్‌నగర్ పోచమ్మగుడి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం స్థానిక ప్రజలకు, బాటసారులకు వేసవి తీవ్రతలో ఊరటనిస్తోంది. ఈ కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, బండారి రమేష్ ప్రారంభించారు. 2016 నుండి ప్రతి వేసవికాలంలో విరామం లేకుండా చలివేంద్రం నిర్వహిస్తున్న శ్రీనివాస్ చారి సేవను వక్తలు ప్రశంసించారు. తాగునీరు, మజ్జిగ పంపిణీతో ప్రయాణికులకు ఉపశమనం కల్పిస్తున్న ఈ సేవ యువతకు స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు.

## ప్రతి పశువుకు గాలికుంటు టీకాలు



**వెల్దండ, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండలంలోని చేర్కూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు వేశారు. సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు సమక్షంలో సిబ్బంది రైతు పొలాలకు వెళ్లి ఆవులు, గేదెలకు టీకాలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పశు ఆరోగ్యమే రైతు ఆర్థిక భద్రతకు పునాది అని, ప్రతి పశువుకు టీకా వేయాలని కోరారు. వ్యాక్సినేషన్ వల్ల అంటువ్యాధులు నివారించి పాల ఉత్పత్తి కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండల్, వార్డ్ మెంబర్ పురుగుల రమేష్, జాజాల రామచంద్రయ్య, గొర్రె జంగయ్య, మీసాల జంగయ్య, సాయిలు, పశు వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పద్మశాలి ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన మహోత్సవానికి ఆహ్వానం

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా మున్సిపల్ ఛైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచులకు ఆదివారం ఉదయం 10 గంటలకు కరీంనగర్‌లోని పద్మశాలి కళ్యాణ మండపం, ఆర్టీసీ వర్క్‌షాప్ ఎదురుగా ఆత్మీయ సన్మాన మహోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మెతుకు సత్యం సభాధ్యక్షత వహించనున్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి, శాసన మండలి సభ్యుడు ఎల్. రమణ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, పలువురు రెవెన్యూ అధికారులు, ఇంజనీర్లు, ప్రముఖ పద్మశాలి కుల పెద్దలు అతిథులుగా హాజరుకానున్నారు. జిల్లాలోని పద్మశాలి కులబాంధవులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా పద్మశాలి సంఘం సంక్షేమ ట్రస్ట్ మరియు అనుబంధ సంఘాలు కోరాయి.

## దండు శేఖర్ గౌడ్‌కు నివాళి అర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**మాడ్గుల, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కిషాన్ మోర్చా అధ్యక్షుడు దండు శేఖర్ గౌడ్ శనివారం ఉదయం 10:45 గంటలకు తుది శ్వాస విడిచారు. ఆయన మరణం కుటుంబానికి, పార్టీ శ్రేణులకు, అభిమానులకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆయన ఆకస్మిక మరణం తీరని లోటుగా మారింది. రాజకీయాల్లో తీసుకున్న ధైర్యవంతమైన నిర్ణయాలు, గ్రామస్థాయిలో ఇచ్చిన తీర్పులు, ప్రజల సమస్యల పరిష్కారంలో చూపిన చలాకితనం ఆయన తెలివితేటలకు నిదర్శనమని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. మరణవార్త తెలిసిన వెంటనే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన లేని లోటు కుటుంబానికి, పార్టీకి, గ్రామానికి ఎప్పటికీ తీరనిదని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## చెన్నూరు గురుకుల హాస్టల్‌లో డెటాల్ తాగిన విద్యార్థిని

**,చెన్నూరు, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మంచిర్యాల జిల్లా చెన్నూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మరో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం. ఇప్పటికే శ్రీహిందు అనే విద్యార్థి మరణించి పది రోజులు కూడా గడవకముందే, ఎనిమిదో తరగతి చదువుతున్న గోట్టాల శరణ్య అనే విద్యార్థిని హాస్టల్‌లో డెటాల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సమాచారం అందుకున్న సిబ్బంది వెంటనే స్పందించి ఆమెను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు చికిత్స కొనసాగుతోంది. వరుస ఘటనల నేపథ్యంలో గురుకుల పాఠశాలల్లో భద్రత, పర్యవేక్షణపై మరిన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# వికసిత్ భారత్ కోసం కృషి చెయ్యాలి





- శివకుమార్‌ను అభినందించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**హైదరాబాద్, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి పట్టణానికి చెందిన జాతీయ యువజన అవార్డు గ్రహీత శివకుమార్ శనివారం జూబ్లీహిల్స్‌లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి, యువత ఉపాధి అవకాశాలు ఎలా సృష్టించుకోవాలి, వ్యవసాయ అభివృద్ధికి అవసరమైన నూతన పద్ధతులు వంటి అంశాలపై చర్చించారు. శివకుమార్ స్వామి వివేకానంద సేవా బృందం పేరుతో చేస్తున్న సేవా కార్యక్రమాలు, రైతుల కోసం చేస్తున్న కృషి వివరించారు. అనంతరం కల్వకుర్తి నాయకులు పూల మొక్కను బహుకరించగా, వెంకయ్య నాయుడు శివకుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ బోడ నరసింహ పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ యువతకు ఉచిత కోచింగ్ సెంటర్లు


**- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





**కడ్తాల్, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కడ్తాల్ మండలం కర్కల్ పహాడ్ గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణ తరగతుల కేంద్రాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన గ్రామీణ యువతకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే సరైన మార్గదర్శకత్వం, ప్రామాణిక పాఠ్యాంశాలు, అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ అవసరమని, ఈ లోటును తీర్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రత్యేక పరీక్షలు, మాక్ టెస్టుల ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించి, ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధం చేయనున్నామని చెప్పారు. గ్రామీణ యువతలో అపారమైన ప్రతిభ ఉన్నప్పటికీ, అవకాశాల కొరత వల్ల వెనుకబడుతున్నారని, ఈ కోచింగ్ సెంటర్లు వారి కలలను నిజం చేసే వేదికగా మారతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బనావత్ తేజీరాం, జాను రమేష్, స్థానిక నాయకులు అయోధ్య, జలీల్, రమేష్, రాజ్‌కుమార్, కృష్ణ, మధు, సంతోష్, మల్లేష్, లచ్చినారి, వార్డు సభ్యులు భాస్కర్, బుజ్జి హనుమ, సికిందర్, జ్యోతి సంతోష్, గ్రామస్తులు శంకర్, దశరథ్, సురేందర్, మల్లేష్, కృష్ణ, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మాదాయపల్లి గ్రామంలో రహదారి అభివృద్ధి



**తలకొండపల్లి, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మాదాయపల్లి గ్రామంలో రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు మట్టిరోడ్లను గ్రామీణ రహదారులుగా అభివృద్ధి చేశారు. గ్రామ సర్పంచ్ గూళ్ల సుధాకర్, ఉప సర్పంచ్ చిల్కం ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. ప్రజలకు సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ఈ రహదారులు సారవంతం చేయబడ్డాయని వారు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మదిగట్ల యాదయ్య, భూషమౌని చంద్రమౌళి, చిల్కం మల్లేష్, ముదిగొండ పరంజ్యోతి, శీలం శ్రీను, కటికల అంజనేయులు, కడియాల లక్ష్మీనారాయణ, కడ్తాల యాదయ్య, మదిగట్ల విష్ణు, నెహ్రూ బాబు, పెంటయ్య, చందు, సతీష్, తుడుం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తా..

**- కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి**



**ఆమనగల్లు, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చేందుకు కార్యక్రమాలు చేపట్టినట్లు కౌన్సిలర్ కొవ్వూరు అనిత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు పెంట తండాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ల సహకారంతో వార్డులో అన్ని విధాలుగా అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్ నాయక్, రవి, ఘన్సియా, తిరుమల్లేష్, వెంకటేశ్వరరెడ్డి, శంకర్, భీమా, చంద్రు, శంకర్, భాస్కర్, రాజు, నరేందర్, శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వేషధారణలో ప్రతిభ

**- స్కూల్ యజమాన్యం సత్కారం**






**శంషాబాద్, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ కుమారుడు సృజన్ తేజ్ (ఎల్‌కేజీ) గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ వేషధారణలో పాల్గొని అందరి ప్రశంసలు పొందాడు. ఈ ప్రతిభను గుర్తించిన శంషాబాద్ పెద్ద గోల్కొండలోని శ్రీ జ్ఞాన సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ యజమాన్యం ఆయనకు చిత్రపటాన్ని బహుకరించింది. ఈ సందర్భంగా జర్నలిస్ట్ శ్రీకాంత్ మాట్లాడుతూ, పిల్లల ప్రతిభను గుర్తించి అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని, ప్రతి పండుగ సందర్భంలో తల్లిదండ్రులు పిల్లలను వేషధారణలో స్కూల్‌కు పంపితే స్కూల్‌కు మంచి పేరు వస్తుందని, తల్లిదండ్రులకు గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అలాగే విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ, ఇంటికి వచ్చిన తర్వాత ఫోన్ ఇవ్వకుండా దగ్గరుండి నేర్పిస్తే వారు ఉత్తమ విద్యార్థులుగా రాణిస్తారని పేర్కొన్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవం

**- పాల్గొన్న టాస్క్ సీవోవో సుంకిరెడ్డి**



**మాడుగుల, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాడుగుల మండలం అంతంపేట గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం రెండవ వార్షికోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఢ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. సుంకిరెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పాటును అందిస్తానని తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు పాడి, పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య, ఉప సర్పంచ్ హరికృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు గోలి మాధవ్ రెడ్డి, గోలి రాఘవ రెడ్డి, గోలి నరోత్తం రెడ్డి, ధ్యాప శేఖర్ రెడ్డి, ధ్యాప మధుకర్ రెడ్డి, గోలి కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ‘ ఉప్పల వెంకటేష్’ చేయూత



**ఆమనగల్లు, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు విటాయిపల్లికి చెందిన సభావత్ రెడ్డి నాయక్ ఇంటి నిర్మాణానికి మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్, మాజీ జడ్పీటీసీ, ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ చేయూతనందించారు. శనివారం రెడ్డి నాయక్ ఇంటి నిర్మాణానికి 30 సిమెంట్ బ్యాగులను సీనియర్ నాయకులు పద్మ జగదీశ్, గ్రామ అధ్యక్షుడు శంకర్ నాయక్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గంలోని పేదలను ఆదుకోవడమే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ లక్ష్యమని తెలిపారు. గూడు లేని నిరుపేదలకు చెందిన ఇండ్ల నిర్మాణానికి చేయూత అందిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాలయ్య, చంద్రు నాయక్, వెంకట్ రెడ్డి, జంగా చారి, మల్లయ్య, పాపయ్య, వీరేశం, శివ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ హౌస్ అరెస్టు



**దేవరకొండ ఏప్రిల్ 04. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** సీఐడీ కార్యాలయం ముట్టడి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఐడీ విచారణ పేరుతో వేదిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు అని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయింది అని ఆయన అన్నారు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చింది. ఇప్పుడు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా చేతులెత్తేసింది అని ఆయన తెలిపారు. అభివృద్ధి మరిచి అరెస్టుల పేరుతో ప్రభుత్వం పబ్బం గడుపుతుంది అని ఆయన తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సహాయం



**ఆమనగల్లు, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన గంగిశెట్టి కృష్ణయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అవార్డు కౌన్సిలర్ నాగిళ్ళ జగన్ స్థానిక నాయకులతో కలిసి మృతుడు కృష్ణయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. తనవంతు సహాయంగా 5 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట తాళ్ల రఘు, గంగిశెట్టి సూర్య ప్రకాష్, ఎండీ అజీమ్, పల్లె యాది, నాగిళ్ళ శ్రీకాంత్, నాగిళ్ళ శేఖర్, ఎండీ అలీమ్, పల్లె శ్రీనివాస్, ఎండీ ముక్తార్ తదితరులు ఉన్నారు.


## నేడు లయన్స్ క్లబ్ 320-ఏ సమావేశం



**ఆమనగల్లు, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** లయన్స్ క్లబ్ జిల్లా 320-ఏ సమావేశం నేడు(ఆదివారం) శంషాబాద్ లోని అతిథి కన్వెన్షన్ లో నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మహేందర్ కుమార్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో క్లబ్ చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించడం జరుగుతుందన్నారు. అలాగే లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషన్ డైరెక్టర్ మగేశ్, లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ బాబురావు, జిల్లా సలహాదారు జి.చెన్న కిషన్ రెడ్డి లు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నతున్నట్లు ఆయన పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొనాలన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- ?పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రారంభోత్సవంలో ఎంపీ మల్లు రవి



**వంగూరు, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో పెద్దమ్మతల్లి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, ముఖ్యమంత్రి సోదరులు ఎనుముల కృష్ణారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, సర్పంచ్ వెంకటయ్యలతో కలిసి పెద్దమ్మ తల్లికి ఎంపీ మల్లు రవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. గ్రామదేవతల శక్తి అంతా వైదిక, పురాతన ఆరాధనలో ఉంటుందని అందులో భాగంగానే గ్రామ దేవతలను పూజించడం సంప్రదాయకంగా వస్తుందని మల్లు రవి తెలిపారు. పూజా కార్యక్రమాలలో ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, ఉప సర్పంచ్ ఎనుముల వేమారెడ్డి, గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాతా రమాబాయి అంబేద్కర్ వివాహ దినోత్సవం



**దేవరకొండ ఏప్రిల్ 04. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** దేవరకొండ పట్టణంలో అంబేద్కర్ వివాహదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 1905 సంవత్సరము విశ్వ మానవ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాతా రమాబాయి అంబేద్కర్ ని వివాహం చేసుకున్నారు రమాబాయి అంబేద్కర్ , అంబేద్కర్ గారికి ఎంతో తోడ్పాటుగా ఉండి పిల్లలను పోషించుకుంటూ అంబేద్కర్ విదేశాలకు వెళ్లినప్పుడు పిడకలు అమ్మి పైసా పైసా కూడా పెట్టి అంబేద్కర్ గారికి ఉన్నత విద్యా కోసం డబ్బులు పంపించిన ఆదర్శం స్త్రీ మూర్తి కుటుంబాన్ని పోషించుకుంటూ అనేక డిగ్రీలకు ఉన్నతమైన చదువులకు ఆమె ఎంతగానో కృషి చేసిందని ప్రజాసంఘాల జేఏసీ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య దళిత రత్న ఎర్ర ఆంజనేయులు అన్నారు. దేశంలో పరిస్థితులు కిష్ట పరిస్థితిలో ఏర్పడుతున్నాయి కేంద్రంలో బిజెపి ఎన్డీఏ గవర్నమెంట్ వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాల డిగ్రీ కాలేజీలలో కళాశాలలో యూనివర్సిటీలలో పాఠ్యపుస్తకాలను దాదాపు1800 (ఒక వెయ్యి ఎనిమిది వందల పాటు) పుస్తకాలను మార్పు చేసినారు సైన్సు ప్రకారంగా మానవ జన్మ ఈ సృష్టి ఉన్నప్పుడు ఇట్టి విషయాన్ని వక్రీకరించి పుట్టుకనే అర్థం లేకుండా ఈ సమాజానికి ఒక మెసేజ్ ని ఇవ్వబోతున్నారు కనుక ఇట్టి విషయాన్ని తీవ్రంగా ఆలోచన చేసి సైన్సు ఏం చెప్తుందో అదే పద్ధతిలో మన మేధాశక్తిని ఆలోచన విధానాన్ని సైన్స్ చెప్పిన విధాన ప్రకారమే ఆలోచన చేయాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొండపల్లి రమేష్, అంకూరి శివ, ఎండి యూసుఫ్ ,గ్యార నరసింహ, జిల్లా శేఖర్, అంకూరి మోష, గుద్దేటి సైదులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లుకు పూర్వ వైభవం తీసుకొస్తాం

- ఎంపీ మల్లు రవి



**ఆమనగల్లు, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** బీఆర్ఎస్ హయాంలో 10 ఏళ్ల కాలంలో ఆమనగల్లు చిన్న బిన్నం చేశారని, అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఆమనగల్లు కు పూర్వ వైభవం తెస్తామని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి తెలిపారు. ఆమనగల్లు పట్టణంలో రూ నాలుగు కోట్లతో చేపట్టిన బీసీ హాస్టల్ భవన నిర్మాణం పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ నేనావత్ పత్య నాయక్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు తో కలిసి ఎంపీ మల్లు రవి పరిశీలించారు. పనులను నాణ్యతగా, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టు సూచించారు. విద్యా రంగంలో ఆమనగల్లును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి విద్య హబ్ గా మారుస్తామని తెలిపారు. అందులో భాగంగానే తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామం వద్ద 25 ఎకరాలలో ప్రభుత్వం రెండు వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మిస్తుందని తెలిపారు. ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల భూ వివాద సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని. భవనం పనులను పూర్తిచేసే విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీతో ఆమనగల్లు పూర్వపు సమితికి వరంలా మారుతుందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో భాగంగా ఆమనగలకు ఏసీబీ కార్యాలయం తీసుకురావడం జరిగిందని, అతి త్వరలో అన్ని డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేస్తామని మల్లు రవి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి ఆమనగల్లు పూర్వ వైభవం తెస్తామని మల్లు రవి ఈ సందర్భంగా తెలిపారు

## పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి

- న్యాయస్థాన ఉద్యోగుల నిరసన



**మహబూబాబాద్, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ న్యాయస్థాన ఉద్యోగులు శనివారం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మోబిన్ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని, కొత్త విధానం ఉద్యోగుల సామాజిక భద్రతకు ముప్పు అని ఆవేదన వ్యక్తం చేశారు. డీఏ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, పాత పెన్షన్ సాధనే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగిస్తామని, మహబూబాబాద్ నుంచి ఉద్యమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో న్యాయస్థాన ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## వెల్దండలో యువకుడి దారుణ హత్య



**వెల్దండ, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండల కేంద్రంలో పాత కక్షల కారణంగా ఓ యువకుడి ప్రాణాలు బలయ్యాయి. రుద్రాక్షల మహేష్ (28) పశువులు, పందులు పెంచుతూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రాత్రి తన కారులో పొలానికి వెళ్తుండగా టిప్పర్ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం దుండగులు బండరాయితో దాడి చేసి హత్య చేశారు. పాత కక్షలే కారణమని పోలీసులు భావిస్తున్నారు. సంఘటన స్థలానికి సీఐ రఘువీరారెడ్డి, ఎస్ఐ కురుమూర్తి చేరుకుని పరిశీలించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## ఘనంగా గాయత్రి విద్యానికేతన్ 35వ వార్షికోత్సవం




వార్షికోత్సవ వేడుకల్లో నృత్యాలు చేస్తున్న చిన్నారులు

**ఎలిగేడు, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని ధూళికట్టలో గాయత్రి విద్యానికేతన్ 35వ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర పద్మాకర్రాజు మాట్లాడుతూ, గ్రామస్థుల సహకారంతో గత 35 ఏళ్లుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తూ అనేక మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దామని తెలిపారు. వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎర్ర పద్మాకర్రాజు, ప్రిన్సిపాల్ ఎర్ర శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అధికార బలోపేతానికి ఆర్థిక సంఘం నివేదిక



రాష్ట్రాలకు కేంద్ర పాలిత ప్రాంతాలకు పంపిణీ నిధులే లక్ష్యంగా అరవింద్ పనగారియ నేతృత్వంలో రూపొందించిన 16 వ ఆర్థిక సంఘం యొక్క నివేదికను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. “2026బి27 నుండి 2030బి31 వరకూ ఐదేళ్ల కాలపరిమితికి” ఆర్థిక నివేదిక వర్తిస్తుంది.

నివేదికలోని ముఖ్యాంశాలు మనం చూసినట్లు అయితే

2011 జనాభాను పరిగణలోకి తీసుకొని రాష్ట్రాల వాటా కాకుండా జనాభా వృద్ధి నీ పరిగణలోకి తీసుకొని రూపొందించారు. అదేవిదంగా ఓపెన్ ఫారెస్ట్ విధానాన్ని కూడా పరిగణలోకి తీసుకున్నారు. దేశ జీడీపీ కి సహకారం పెంపొందించడం కోసం పన్ను ఆర్థిక కృషికి ప్రాధాన్యత ఇచ్చారు.

మొత్తం రాబోయే ఐదేళ్ల కాలానికి 16 వ ఆర్థిక సంఘం మొత్తం 9.47 లక్షల కోట్లను కేటాయించింది.

1)స్థానిక సంస్థలకు 7,91,493 కోట్లను కేటాయించింది

2) విపత్తు నిర్వహణకు 1,55,916 కోట్లను కేటాయించింది.

స్థానిక సంస్థలు బలోపేతానికి ముఖ్య ప్రాధాన్యత ఇచ్చింది. 80 శాతం ప్రాథమిక గ్రాంట్లకు కేటాయించి 20 శాతం పనితీరు ఆధారిత విధంగా కేటాయింపు ప్రక్రియ చేపట్టారు. గ్రాంట్స్ ను పొందే విషయంలో రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని సరయిన సమయంలో ఏర్పాటు చేసి స్థానిక సంస్థల అడిట్ నిర్వహణ ఆధారంగా కేటాయింపు చేపట్టారు. గత 15 వ ఆర్థిక సంఘం కన్నా ఈసారి 16 వ ఆర్థిక సంఘం లో ఎక్కువ కేటాయింపులు చేపట్టారు. దాని కింద రాష్ట్ర విపత్తు నిర్వహణకు మరియు జాతీయ విపత్తు నిర్వహణకు అధిక కేటాయింపులు చేపట్టారు.

ఆర్థిక లోటును 2030 బి31 నాటికి దేశ జీడీపీ లో 3.5 శాతానికి తగ్గించాలని అంచనా వేసుకుంది. అదేవిదంగా రాష్ట్ర వార్షిక ఆర్థిక లోటు పరిమితిని జీడీపీ లో 3 శాతం ఉండే విదంగా రూపొందించింది ఈ ఆర్థిక సంఘం. మరియు రాష్ట్రాలు మరియు కేంద్రం యొక్క ఉమ్మడి అప్పులను ప్రస్తుతం 77.3 శాతం ఉన్న అప్పులను 2030 బి31 నాటికి 73.1 శాతానికి తగ్గించాలని ఆర్థిక సంఘం నిర్దేశించింది. దాంతో పాటు ఆర్థిక సంఘం కొన్ని మార్పులు కూడా చేయాలని రూపొందించుకుంది అవి

1) విద్యుత రంగం లో డిస్కం ల ప్రైవేటీకరణలు చేయడం

2) సరిగా పనిచేయని 308 రాష్ట్ర స్థాయి ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయడం

3 ) సబ్సిడీల ఖర్చును తగ్గించి నగదు బదిలీ పథకాలకు స్పష్ట నిర్దేశనలు సూచించి ప్రక్షాళన చేయడం.

“కేంద్ర పన్నుల డివిజిబుల్ పుల్ లో రాష్ట్రాల యొక్క వాటాను 41 శాతంగా నిర్దేశించింది.

ఆర్గనైజేషన్ ప్రీమియం ద్వారా దేశం లోని పట్టణీకరణనను ప్రోత్సహించి పది వేల కోట్లతో పట్టణాల సమీప ప్రాంతాలను వృద్ధి చెందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. నా నాటికి పెరుగుతున్న జనాభా ఆధారంగా 2011 జనాభా ను పరిగణలోకి తీసుకొని పట్టణ శివారు ప్రాంతాల అభివృద్ధికి అవకాశం కల్పించింది.

10 లక్షల నుండి 40 లక్షల లోపు జనాభా ఉన్న నగరాలలో మౌలిక వసతులు కల్పించి వరదనీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించి మురుగు నీరు ఘన వ్యర్థాలను తొలగించి మంచి నీటి సరఫరా సకాలంలో కల్పించి ఆరోగ్య రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం కోసం దాదాపు 60000 వేల కోట్లను ఆర్థిక సంఘం కేటాయించింది.

ప్రభుత్వ వ్యవస్థల పనితీరుకు జవాబు దారి తనం కి నిధుల కేటాయింపులకు ఆర్థిక సంఘం ప్రణాళిక అనేది ముఖ్య ఆయువు పట్టు లాంటిది.

**వ్యాసకర్త**

గోరుపాటి శంకర్
అసోసియేట్ ఎడిటర్
- నీలగిరి ఎక్స్ ప్రెస్




# సొంతింటి కల నెరవేరుస్తున్న ప్రభుత్వం

– ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్లు, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పేదోడి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన పాతకోట మణెమ్మ సాయిలు దంపతులు ఇందిరమ్మ పథకం ద్వారా నిర్మించుకున్న ఇంటిని శనివారం మున్సిపల్ ఛైర్మన్ పత్యానాయక్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో నిరుపేదలకు ఒక్క ఇల్లు కూడా అందించలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే పేదల సొంతింటి కలను నెరవేరుస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. పేదలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, పూసల సత్యం, మెకానిక్ బాబా, సురేష్ నాయక్, కండె సాయి, నాజర్, విజయ్ నాయక్, శేఖర్ గౌడ్, పాతకోట రాజు, గుండ్రాతి కుమార్ గౌడ్, మేదరి శ్రీను, రఫీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి



**ఆమనగల్లు, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా జరుపుకునే వేడుకే ఈస్టర్ పండుగ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభు యేసుక్రీస్తు పునరుత్థానం మనిషికి నూతన ఆశలు, విశ్వాసం, ప్రేమ, శాంతి సందేశాన్ని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈస్టర్ పండుగ సమాజంలో సహనం, కరుణ, సేవాభావం వంటి విలువలను మరింత బలపరచాలని ఆకాంక్షించారు. ఈస్టర్ పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల అభివృద్ధికై తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ సమావేశం



**పెద్దపల్లి, ఏప్రిల్ 04(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ సోషల్ ఫోరమ్ సహకారంతో శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ సెషన్స్ ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లాలోని 11 పీఎం శ్రీ పాఠశాలల నుంచి 38 మంది విద్యార్థులు వివిధ దేశాల ప్రతినిధులుగా పాల్గొని అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మీడియా ప్రతినిధుల పాత్రలను కూడా విద్యార్థులు పోషించారు. బాలల హక్కులు, నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై రోల్ ప్లే కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. జిల్లా విద్యాధికారి జి. శారద మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో సివిల్ సర్వీసుల్లో చేరి దేశ తరఫున అంతర్జాతీయ వేదికలపై ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించడంలో ఉపయోగకరమని అన్నారు. పోటీల్లో అప్పన్నపేటకు చెందిన సి. హెచ్. కీర్తి మొదటి బహుమతి, లింగాపూర్ మోడల్ స్కూల్‌కు చెందిన బి. అద్వైత్ రెండవ బహుమతి, అప్పన్నపేటకు చెందిన టి. రిషిత మూడవ బహుమతి సాధించారు. విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఎన్ఓ ఆగయ్య, అప్పన్నపేట ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం, సోషల్ ఫోరమ్ ప్రతినిధులు మార రమేష్, లింగం శ్రీనివాస్, గడ్డం రాజనర్సు, కొండం శ్రీనివాసరెడ్డి, వనపర్తి అంజయ్య, మూల శ్రీనివాస్, పుల్లూరి అంజయ్య, ఎం. కుమారస్వామి, ఎం. దేవరాజు, ఎన్. రాజేశం మరియు పాఠశాలల గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

# ఫామాయిల్ సాగులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు



**పాలకుర్తి, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అందించే ఏకైక పంట ఫామాయిల్ మాత్రమేనని వ్యవసాయ శాఖ అధికారి బండి ప్రమోద్ కుమార్ తెలిపారు. పాలకుర్తి మండలం బిమ్లా నాయక్ తండ మరియు ఎల్కలపల్లి గ్రామాల్లో శనివారం రైతులు వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో తొలి పంట కోతలను ప్రారంభించారు. నాలుగేళ్ల క్రితం నాటిన పామాయిల్ సాగు ఈ ఏడాది పంట కాపుతో గెలలు కోతకు రావడంతో రైతులు ఒడ్నాల స్వప్న, భూక్య బాలు నాయక్ సంతోషం వ్యక్తం చేశారు. మండలంలో రైతులు ఒకే పంటలపై ఆధారపడకుండా పంటమార్పిడిలో భాగంగా ఆయిల్ పామ్ సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి బి. శశిధర్, సర్పంచ్ ఇస్లావత్ అఖిల, తిరుమల ఆయిల్ పామ్ ఫీల్డ్ అసిస్టెంట్ టీ. ప్రశాంత్ మరియు రైతులు పాల్గొన్నారు.

# వరల్డ్ ఛాంపియన్ చికితకు ఎమ్మెల్యే విజయరమణ రావు అభినందనలు



ఆర్చరీ క్రీడాకారిణి చికితను అభినందిస్తున్న ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.

**ఎలిగేడు, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సుల్తానాపూర్ గ్రామానికి చెందిన అర్చరీ క్రీడాకారిణి, వరల్డ్ ఛాంపియన్ తానిపర్తి చికిత ఇటీవల బ్యాంకాక్‌లో జరిగిన ఆసియా కప్ వరల్డ్ ర్యాంకింగ్ టోర్నమెంట్ స్టేజ్--1లో మిక్స్ టీమ్ విభాగంలో గోల్డ్ మెడల్, ఉమెన్స్ టీమ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా శనివారం శివపల్లి గ్రామంలోని ఆమె నివాసంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి చికితను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎలిగేడులో వాహనాల తనిఖీ




**ఎలిగేడు, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎలిగేడు మండలంలో ఎస్ఐ మధుకర్ వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా సరైన పత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో ఏఎస్ఐ రామచంద్రరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్ శేఖర్ యాదవ్



**తలకొండపల్లి, ఏప్రిల్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తలకొండపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని శనివారం సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలకు పండ్లు, ఫలహారాలు పంపిణీ చేసి, తల్లులకు పట్టుచీరలు అందజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అంగన్వాడి చైర్మన్‌ను సత్కరించారు. సర్పంచ్ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, బాలలే రేపటి పౌరులు కాబట్టి వారికి సరైన సమయంలో పోషకాహారం అందించాలని, అంగన్వాడి టీచర్లు మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర, వార్డు సభ్యురాలు పద్మ జ్యోతి, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన నల్లటి ఫిల్మ్ టింటెడ్ గ్లాస్ తొలగింపుపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



**కరీంనగర్, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** నగరంలో వాహనాల అద్దాలకు నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన నల్లటి ఫిల్మ్ టింటెడ్ గ్లాస్ పై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. బస్టాండ్ ఆవరణ, డి.ఐ.జి ఆఫీస్ కార్నర్ వంటి ప్రధాన కూడళ్లలో శనివారం ఈ డ్రైవ్ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా సుమారు 10 కార్లను గుర్తించిన పోలీసులు వాటి అద్దాలపై ఉన్న బ్లాక్ ఫిల్మ్‌ను అక్కడికక్కడే తొలగించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం వాహనాల అద్దాలకు ఎలాంటి నల్లటి కోటింగ్ లేదా ఫిల్మ్ ఉండకూడదని, ఇది భద్రతా పరంగా ముప్పుగా మారుతుందని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానా విధించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి పనులు పునరావృతం కాకుండా కౌన్సెలింగ్ ఇచ్చారు. నగరంలో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులు స్వచ్ఛందంగా తమ కార్లకు ఉన్న బ్లాక్ ఫిల్మ్‌ను తొలగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి, ఆర్.ఎస్.ఐ శ్రీకాంత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక జవాబు పత్రాల ఆవిష్కరణ



**కరీంనగర్, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
స్థానిక పిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధన్‌గర్‌వాడిలో రాబోయే ఎస్ఏ-2 పరీక్షల కోసం ప్రత్యేకంగా రూపొందించిన జవాబు పత్రాలను శనివారం ఘనంగా ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. ప్రమోద అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పరీక్షల ఇన్‌చార్జి ఎం. శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ, పిఎం పథకంలో భాగంగా పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచేందుకు అనేక మార్పులు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థుల కోసం పాఠశాల పేరు, లోగో, స్పష్టమైన మార్జినల్ లైన్లతో కూడిన జవాబు పత్రాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఇవి విద్యార్థులు పరీక్షలను క్రమపద్ధతిలో అందంగా రాయడానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. అత్యాధునిక వసతులు, మెరుగైన విద్యా సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ వినూత్న ప్రయత్నానికి సహకరించిన సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు.

## ఎండ తాపానికి ఉపాధి హామీ కూలీలకు మజ్జిక పంపిణీ



**హుస్నాబాద్, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ కూలీల ఆరోగ్య పరిరక్షణ కోసం మజ్జిక పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని నాజోని బోరు వద్ద పని చేస్తున్న సుమారు 70 మంది కూలీలకు సర్పంచ్ అలువాల శంకర్ ఆధ్వర్యంలో మజ్జిక పాకెట్లు అందజేశారు. ఎండలో కష్టపడుతున్న శ్రమజీవులకు చల్లని ఉపశమనం కలిగించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఉపాధి హామీ కూలీల ఆరోగ్యం, సంక్షేమం తమ ప్రాధాన్యత అని, వేసవి కాలంలో వారికి ఉపశమనం కలిగించేందుకు ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కొత్త మధు, పంచాయతీ సెక్రటరీ జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ మహితతో పాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి సమానత్వానికి మార్గదర్శి



భారతదేశపు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త, ప్రముఖ రాజకీయ నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు. బాబూజీగా ప్రసిద్ధి చెందిన ఆయన జీవితం సమానత్వం, న్యాయం, సేవకు ప్రతీకగా నిలిచింది. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న ఆయన జయంతిని సామాజిక సమానత్వ దినోత్సవంగా గుర్తించి, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థల్లో ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు. 1908లో బీహార్ రాష్ట్రం భోజ్‌పూర్ జిల్లా చంద్వా గ్రామంలో జన్మించిన జగ్జీవన్ రామ్ చిన్ననాటి నుంచే కష్టాలను ఎదుర్కొంటూ ఎదిగారు. కుల వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి, స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ ప్రభావంతో చురుకుగా పాల్గొన్నారు. సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని బ్రిటిష్ చేత అరెస్టయ్యారు. 1936 నుండి 1986 వరకు సుమారు 50 సంవత్సరాల పాటు ప్రజాప్రతినిధిగా సేవలందించడం ఆయన విశిష్టత. 1952 నుండి మరణించే వరకు నిరంతరాయంగా పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగి అరుదైన రికార్డు సృష్టించారు. 1946లో జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా నియమితులై, దాదాపు 30 సంవత్సరాల పాటు కేబినెట్ మంత్రిగా పనిచేశారు. కార్మిక, రైల్వే, కమ్యూనికేషన్స్, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖలను నిర్వహించారు. వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించి, రైతుల సంక్షేమం, ఆహార భద్రత కోసం తీసుకున్న నిర్ణయాలు దేశాభివృద్ధికి దోహదపడ్డాయి. 1971 ఇండో-పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఉన్న ఆయన నాయకత్వం ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పడింది. 1977 నుండి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేసి దేశ రాజకీయ స్థిరత్వానికి సేవలందించారు. దళితుల హక్కుల కోసం జీవితమంతా అంకితమై, ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపనలో కీలక పాత్ర పోషించారు. సమానత్వం కోసం నిరంతర కృషి చేశారు. ఆయన కుమార్తె మీరా కుమారి 2009--2014 మధ్య లోక్‌సభ స్పీకర్‌గా సేవలందించారు. ఆయన గౌరవార్థం నిర్మించిన సమత స్థల్ ఆయన సమానత్వం, సామాజిక న్యాయం పట్ల ఉన్న నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తోంది. 1986 జూలై 6న కన్నుమూసినప్పటికీ ఆయన రాజకీయ, సామాజిక వారసత్వం నేటికీ ప్రేరణగా నిలుస్తోంది. బాబు జగ్జీవన్ రామ్ జయంతి మనకు సమానత్వం, న్యాయం, సేవ అనే విలువలను గుర్తుచేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. ఆయన చూపిన మార్గం సమాజ అభివృద్ధికి పునాది అని భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది.

వేల్పుల మహేందర్
ఎమ్మెస్సీ,ఎంఏ,ఎం.ఈడి
9912775834



# ఘనంగా మేధో దివ్యాంగుల పాఠశాల వార్షికోత్సవం

**తిమ్మాపూర్, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మానవ సేవే మాధవసేవ అని, మానసికంగా, శారీరకంగా వైకల్యం కలిగిన విద్యార్థులకు సహాయం అందించడం గొప్ప ఆత్మసంతృప్తి కలిగిస్తుందని తెలంగాణ రాష్ట్ర మీడియా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీ మహాత్మానగర్‌లో స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేధో దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల 36వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాసరెడ్డి, ట్రస్ట్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, ట్రస్టు సభ్యులతో కలిసి జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జన్యు లోపాలతో మేధోపరమైన వెనుకబాటుతనం కలిగిన బాలబాలికల కోసం స్వాతంత్ర్య సమరయోధులు ముందుచూపుతో పాఠశాలను ఏర్పాటు చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ పాఠశాలను దేవాలయంగా అభివర్ణిస్తూ, పిల్లల సంరక్షణలో నిమగ్నమై ఉన్న టీచర్లు, సిబ్బంది దేవుళ్లతో సమానమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 50 లక్షల రూపాయలు కేటాయించిందని, తనవంతుగా అన్ని విధాలుగా సహకారం అందిస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఈ పాఠశాలను తీసుకెళ్లి సందర్శించేలా కృషి చేస్తానని చెప్పారు. విద్యార్థులు స్వయం ఉపాధి కోసం విస్తరాకులు తయారీ ద్వారా రోజుకు 500 రూపాయలు సంపాదించి, మూడు లక్షలు బ్యాంకులో జమ చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ 1990లో పాఠశాల ప్రారంభమై, 1996లో ట్రస్ట్ సభ్యుడిగా చేరినట్లు గుర్తు చేశారు. దాతల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేశామని, 2004లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 25 లక్షలతో భవనాలను నిర్మించామని తెలిపారు. సోషల్ వెల్ఫేర్ శాఖ సహకారంతో 26 లక్షల విలువైన బస్సును కేటాయించారని వివరించారు. పాఠశాలకు ప్రతి సంవత్సరం తనవంతుగా 20,000 అందిస్తానని చీఫ్ ఇంజనీర్ సుమతి దేవి ప్రకటించారు. ఈ పాఠశాలలో 18 ఏళ్లు దాటిన విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీయడానికి కొవ్వొత్తులు, విస్తరాకులు, సరుపు తయారీ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 127 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, వారిలో 77 మంది వసతిగృహంలో, 50 మంది డేస్కాలర్ విద్యార్థులుగా ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి పంపిన సందేశాన్ని కరీంనగర్ పరిశ్రమల జిఎం సాల్మన్ రాజ్ చదివి వినిపించారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సదానందం గౌడ్, ఆర్డీవో మహేశ్వర్, సీనియర్ జర్నలిస్ట్ మధుసూదన్ రెడ్డి, ట్రస్టీ బి. వెంకటయ్య, చీఫ్ ఇంజనీర్ సుమతి దేవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.




## రామగుండం జిడికె--1 సిహెచ్పి బొగ్గు రవాణా రికార్డు

**పెద్దపల్లి, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రామగుండం ఆర్జి--1 జిడికె--1 సిహెచ్పి లో 2025--26 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు రవాణా అల్ టైం రికార్డు నమోదైంది. జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, 2015--16లో 1322 రేకుల ద్వారా 51 లక్షల టన్నుల రవాణా జరగగా, 2025--26లో 1376 రేకుల ద్వారా 55 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసి కొత్త రికార్డు సృష్టించారు. మార్చి నెలలో కూడా 147 రేకుల ద్వారా 5 లక్షల 85 వేల టన్నుల రవాణా జరగడం ద్వారా, ఇంతకు ముందు డిసెంబర్ 2025లో నమోదైన 135 రేకుల రికార్డును అధిగమించారు. ఈ విజయానికి సహకరించిన అధికారులు, సూపర్‌వైజర్లు, యూనియన్ నాయకులు, ఉద్యోగులను లలిత్ కుమార్ అభినందించారు. అత్యధిక స్థాయిలో రవాణా సాధనలో సహకరించిన రైల్వే ఏరియా ఆఫీసర్ అక్షయ్ కుమార్ పాటిల్, రామగుండం స్టేషన్ సూపరింటెండెంట్ మునిరాం మీనాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని అత్యున్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.



# అక్రమాలకు అడ్డగా మారిన శాతవాహన యూనివర్సిటీ - ఎస్ఎఫ్ఐ



**కరీంనగర్, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శాతవాహన యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ఉమేష్‌కుమార్‌పై అవినీతి, అక్రమాల ఆరోపణలు చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ తీవ్రంగా మండిపడ్డారు. ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగాల నియామకాలు, అభివృద్ధి పనుల్లో అక్రమాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ సమస్యలపై ప్రశ్నించే విద్యార్థులను అర్బన్ నక్సలైట్లు అని పోల్చడం బాధాకరమని, నిరాధార ఆరోపణలతో అకడమిక్ వాతావరణాన్ని దెబ్బతీస్తున్న వారిపై వీసీ, రిజిస్ట్రార్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. పోలీస్ కమిషనర్ కరీంనగర్‌లో అర్బన్ నక్సలైట్లు లేరని ప్రకటించినప్పటికీ, యూనివర్సిటీ అధికారులు విద్యార్థుల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇలాంటి ప్రచారం వల్ల యూనివర్సిటీకి కొత్త అడ్మిషన్లు తగ్గే ప్రమాదం ఉందని, అధికారుల ఇష్టానుసార నిర్ణయాలు, నియామకాలు, నిర్మాణాల్లో అవినీతి జరుగుతోందని ఆరోపించారు. విద్యార్థి సంఘాలను అణచివేయడం ప్రజాస్వామ్యంలో సిగ్గుచేటు అని పేర్కొన్నారు. యూనివర్సిటీ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం పక్కన పెట్టి వ్యక్తిగత ప్రయోజనాల కోసం మాత్రమే వీసీ పనిచేస్తున్నారని, ఆయన వ్యవహార శైలి యూనివర్సిటీని నాశనం చేస్తోందని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎంక్వైరీ కమిటీ వేసి శాతవాహన యూనివర్సిటీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను అడ్డుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# కవిత నాయకత్వంలో జరగనున్న నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి



**గన్నేరువరం, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, కవిత నాయకత్వంలో ఈనెల 25న మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో జరగనున్న నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన పేర్కొన్నదాని ప్రకారం, తెలంగాణ అస్థిత్వంతో సమాజిక న్యాయమే లక్ష్యంగా కొత్త పార్టీ ఏర్పడనుందని, ప్రజల మద్దతుతో తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంతో కుమ్మక్కైన ప్రతిపక్ష పార్టీల నాయకులు పోరాటం చేయలేకపోతున్న సమయంలో, జాగృతి అధ్యక్షురాలు కవిత మాత్రమే ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తోందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గన్నేరువరం మండలం మైలారం గ్రామానికి చెందిన బిసి నాయకుడు గువ్వ శ్రీనివాస్, మనకోండూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన కసుంబ మంజుల, అరెల్లి అనిత, రొడ్డ పద్మ, లింగాపూర్‌కు చెందిన తాళ్ళ సునిత, కరీంనగర్‌కు చెందిన దుర్శెట్టి సుజాతలు తెలంగాణ జాగృతిలో చేరారు. జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారికి జాగృతి కండువా కప్పి ఆహ్వానం పలికారు. కవిత రాష్ట్రవ్యాప్తంగా జనంబాట కార్యక్రమం ద్వారా ప్రజల జీవన విధానం, ఇబ్బందులు, నాణ్యతలేని వైద్యం, విద్య వంటి సమస్యలను స్వయంగా తెలుసుకుంటున్నారని హరిప్రసాద్ వివరించారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా ఇప్పటికీ పేద ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు అందలేదని, కరెంటులేని గ్రామాలు, గిరిజన తండాలు, గుడిసెలు ఇప్పటికీ ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా, సమాజిక న్యాయమే అజెండాగా, ఆ వర్గాల ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధే విధానంగా కవిత నాయకత్వంలో వచ్చే పార్టీ తెలంగాణ భవిష్యత్తుకు దారిదీపమవుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే దాదాపు 50 కమిటీల ద్వారా ప్రజల అజెండాకు రూపకల్పన జరుగుతోందని, ఈనెల 25న మునీరాబాద్ వేదికగా కొత్త పార్టీ ఆవిర్భావం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, మహిళ విభాగం అధ్యక్షురాలు అంకం శివరాణి, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు ఏర్పాటుపై బీజేపీ తీవ్ర విమర్శలు



**కరీంనగర్, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హుజూరాబాద్ శివారులోని సిర్సపల్లి, రంగాపూర్ సమీపంలో ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రాంతం జనావాసాలకు దగ్గరగా ఉండటమే కాకుండా వన్యప్రాణులు సంచరించే గుట్టలు ఉన్నాయని, ఇక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తే ప్రజల ఆరోగ్యానికి, వన్యప్రాణులకు తీవ్రమైన హాని కలుగుతుందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. బండి సంజయ్ మాట్లాడుతూ, ఒక సమస్యను పరిష్కరించడానికి మరో సమస్యను సృష్టించడం సరికాదని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆపాలని హెచ్చరించారు. గత పాలకులు ప్రతిపాదించిన డంపింగ్ యార్డును కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలోకి తీసుకువస్తోందని, ఈ నిర్ణయానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ బాధ్యత వహించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి, ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హుజూరాబాద్ ప్రజల ఆందోళనకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బండి సంజయ్ హెచ్చరించారు. తరువాత ఆయన ఇల్లందకుంట మండల కేంద్రానికి వెళ్లి శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవంలో పాల్గొన్నారు. స్థానికులు ఘన స్వాగతం పలికి, ఉత్సవ నిర్వాహకులు గజమాలతో సత్కరించారు.


# హిందువుల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

**- నలువాల తిరుపతి**




**జగిత్యాల , ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సెక్యులరిజం ముసుగులో హిందుత్వాన్ని కించపరచడం కాంగ్రెస్ నాయకులకు ఫ్యాషన్ అయిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని, హిందూ దేవి దేవతలను విమర్శించడం సహించేది లేదని హెచ్చరించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ వేదమంత్రోచ్ఛరణలపై చేసిన వ్యాఖ్యలు కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని, హిందువుల ఓట్లతో గెలిచి వారి మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ నాయకులు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి హిందూ సంప్రదాయాలపై చేసిన వ్యాఖ్యలు కూడా హిందువులను అవమానించేవిగా ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ ముస్లింల పార్టీ అని నిరూపించుకున్నారని ఎద్దేవా చేశారు. గతంలో రాహుల్ గాంధీ హిందూ దేవతలను హింసవాదులుగా అభివర్ణించిన వ్యాఖ్యలు ప్రజలు మరచిపోకముందే, ఇప్పుడు పీసీసీ అధ్యక్షుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. రామ మందిర నిర్మాణాన్ని అడ్డుకోవడానికి కాంగ్రెస్ న్యాయవాదులే సుప్రీం కోర్టులో వాదించారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో హిందువులు కాంగ్రెస్ పార్టీని పాతాళంలోకి పాతిపెట్టి సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని బీజేపీ నేతలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షుడు ఇట్నేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం చెట్ల ధ్వంసంపై అధికారుల స్పందన




**గన్నేరువరం, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గునుకుల కొండాపూర్ గ్రామ శివారులో హరితహారం కింద నాటిన చెట్లు భారీగా ధ్వంసం అవుతున్న ఘటన కలకలం రేపింది. వరద కాలువ పరిసర ప్రాంతాల్లో మట్టి మాఫియా జెసిబీల సహాయంతో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతూ అడ్డుగా ఉన్న చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికి వేస్తున్నారని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై నీలగిరి ఎక్స్‌ప్రెస్ కథనం వెలువడిన వెంటనే అధికారులు స్పందించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి, చెట్లు ధ్వంసం చేసిన బాధ్యుడు అదే గ్రామానికి చెందిన పొన్నాల మధును గుర్తించి నోటీసు జారీ చేశారు. అనంతరం జరిమానా విధిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హరితహారం కింద నాటిన మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు స్పష్టం చేశారు. వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న సర్పంచ్, పాలకవర్గ సభ్యుల తీరుపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, పర్యావరణ పరిరక్షణకు ఇది మంచి సంకేతమని అభిప్రాయపడ్డారు.

# ప్రజాస్వామ్య విలువలను దిగజారుస్తున్న ప్రభుత్వం

**- బుర్ర శ్రీనివాస్ గౌడ్**



**హుస్నాబాద్, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గజ్వేల్ క్యాంప్ కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను కాపాడవలసిన ప్రభుత్వం అప్రజాస్వామికంగా దాడులు చేయడం సరికాదని అన్నారు. ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి జరగడం దుర్మార్గమని, ఇది రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని స్పష్టంగా చూపుతోందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ, ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని గూండాల రాజ్యంగా మార్చేశారని ఎద్దేవ చేశారు. దాడులకు పాల్పడుతున్న గుండాలను పోలీసులు అడ్డుకోవడం లేదని ప్రశ్నిస్తూ, కాంగ్రెస్ కుట్రలకు బిఆర్ఎస్ ఏమాత్రం భయపడదని స్పష్టం చేశారు. గ్రామ సభల్లో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ నాయకులను తిట్టుకుంటున్నారని, త్వరలోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీని తరిమికొడతారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ధీటుగా ఎదుర్కొంటామని, రానున్న రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని బుర్ర శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

## దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ సమక్షంలో ఎస్ఐఆర్ మ్యాపింగ్




**పెద్దపల్లి, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి సయ్యద్ నబీ మస్జిద్ సమీపంలో దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో, మండల రెవెన్యూ అధికారి సమన్వయంతో ఎస్ఐఆర్ మ్యాపింగ్ కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ సంఖ్యలు 58, 59, 60, 61లకు చెందిన బి.ఎల్.ఓలు, 9వ మరియు 28వ వార్డు కౌన్సిలర్ల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో 9వ, 28వ వార్డు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా కౌన్సిలర్లు నదీమ్, తూముల లత సుభాష్ హాజరయ్యారు. జి.పి.ఓ రాధా, బి.ఎల్.ఓలు సుమాంజలి, రజిత, ఉమా, స్రవంతి, శ్రీదేవి మరియు దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి సొసైటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## 6 గ్యారంటీల అమలుపై మంత్రి బండి సంజయ్ సవాల్



**కరీంనగర్ , ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హుజూరాబాద్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణలో 6 గ్యారంటీలు అమలవుతున్నాయని చెప్పడం పచ్చి అబద్ధమని మండిపడ్డారు. అబద్దాలాడటంలో రేవంత్ రెడ్డికి ఆస్కార్ ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు.సీఎంకు సవాల్ విసురుతూ, కేరళ మీడియాను వెంటబెట్టుకుని తెలంగాణలో ఏ గ్రామానికైనా వెళదాం. మహిళలకు నెలనెలా రూ.2500లు, తులం బంగారం, స్కూటీ, వృద్ధులకు రూ.4 వేల ఆసరా పెన్షన్లు, నిరుద్యోగులకు రూ.4 వేల భృతి, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, రైతులకు రైతు భరోసా పైసలు ఇస్తున్నట్లు మీరు నిరూపిస్తే నేను వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేస్తా. ఇవి అమలు కాలేదని నేను నిరూపిస్తా... మీరు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గతంలో బీహార్, ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కూడా ఇలాంటి అబద్దాలు చెప్పి కాంగ్రెస్ పార్టీని ఓడిపోయేలా చేశారని, ఇప్పుడు కేరళలో కూడా అదే పద్ధతిలో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని బండి సంజయ్ అన్నారు. కేరళ ప్రజలు, మీడియా తెలంగాణకు వచ్చి వాస్తవాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజాస్వామ్యంపై దాడి కాంగ్రెస్ దౌర్జన్యం

**- ఉప్పు రాజ్ కుమార్**



**పెద్దపల్లి, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**

గజ్వేల్‌లో బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికార నివాస క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసం చేయడంతో పాటు గోడలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోలను బలవంతంగా ఏర్పాటు చేయడం తీవ్రంగా ఖండనీయమని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ అన్నారు.ప్రజాస్వామ్యంపై ఇలాంటి దౌర్జన్యం కాంగ్రెస్ పార్టీ అహంకారం, అసహనం, రాజకీయ దివాళాను స్పష్టంగా చూపిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఖ్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం జీర్ణించుకోలేక కాంగ్రెస్ నీచ రాజకీయాలకు దిగిందని విమర్శించారు. క్యాంప్ కార్యాలయాలు ప్రజాప్రతినిధుల నివాసాలే తప్ప ముఖ్యమంత్రి ఫోటోలు పెట్టాల్సిన నిబంధన ఎక్కడా లేదని, ఇది పూర్తిగా చట్టవిరుద్ధమైన చర్య అని అన్నారు. ఇలాంటి దుండగ చర్యలకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ తీవ్ర ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు.ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించాలి గానీ గోడలపై బలవంతంగా ఫోటోలు పెట్టడం కాదు అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఘటనతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల దృష్టిలో మరింత దిగజారిందని అన్నారు.

## డంపింగ్ యార్డ్ పై జేఏసీ ఏర్పాటుచేయాలని డిమాండ్ - ప్రణవ్



**కరీంనగర్, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

హుజూరాబాద్ పట్టణ పరిధిలోని సిర్సపల్లి శివారులో ప్రతిపాదించిన వేస్ట్ టు ఎనర్జీ డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం నిరసన వేదిక వద్దకు వెళ్లి ప్రజలకు సంఘీభావం తెలుపుతూ, ఈ సమస్య పరిష్కారానికి అన్ని వర్గాలు కలిసి జేఏసీ ఏర్పాటు కావాలని సూచించారు.ప్రణవ్ మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలతో పాటు పంట పొలాలకు కూడా ఇబ్బందులు తలెత్తుతాయని, జనావాసాల మధ్య కాకుండా వేరే చోటుకు మార్చడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజలకు వ్యతిరేకంగా పనిచేయదని స్పష్టం చేశారు.కొత్తగా వచ్చిన కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లామని, అన్ని పార్టీలతో కలిసి సమగ్ర నివేదిక తయారు చేసి ముందుకు వెళ్తామని చెప్పారు. అవసరమైతే మంత్రులతో పాటు ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామని, ఈ ప్రాంత బిడ్డగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ప్రణవ్ మరోసారి స్పష్టం చేశారు. రాజకీయాల వలలో చిక్కుకోకుండా సమస్య పరిష్కారమే ధ్యేయంగా అందరం కలిసి ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం, ఘర్షణ..

### నలుగురు పోలీసాఫీసర్లను సస్పెండ్ చేసిన ఈసీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల వాతావరణం ఉద్రిక్తంగా ఉంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటనలోనే అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 2న మంత్రి అమిత్ షా బెంగాల్‌లోని భవానిపూర్‌లో పర్యటించారు. అక్కడ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు.అయితే, ఈ రోడ్ షోలో ఘర్షణ వాతావరణం తలెత్తింది. బీజేపీ శ్రేణులు పాల్గొన్న ఈ రోడ్ షోలో టీఎంసీకి చెందిన కొందరు దాడికి పాల్పడ్డారు. దీంతో ఇరుపక్షాల మధ్య



దాడి జరిగింది. సాధారణంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొనే కార్యక్రమాలకు కఠిన భద్రత ఉంటుంది. ఇలాంటి దాడులకు అవకాశం ఉండదు. కానీ, భవానిపూర్‌లో మాత్రం హింసాత్మక వాతావరణం ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు చేసింది. దీనిపై నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని ఈసీ కోరింది. ఈ నివేదిక ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యుల్ని చేస్తూ సిద్ధార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. శాంతి భద్రతల్ని కాపాడటంలో వీరు విఫలమయ్యారని ఆరోపించింది. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో భవానిపూర్ నియోజకవర్గం చాలా కీలకం. ఎందుకంటే ఇక్కడి నుంచి సీఎం మమతా బెనర్జీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి పోటీ చేస్తున్నారు. వీరిలో ఎవరు గెలిచినా సీఎం కావడం ఖాయం. అయితే, మమతను ఓడించాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. అందుకే ఈ నియోజకవర్గంలో ఎన్నికల తతంగా ఆసక్తికరంగా మారింది.

# ఆ గ్యాస్ సిలిండర్‌లకు అడ్రస్ ప్రూఫ్ అక్కర్లేదు : కేంద్రం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

పశ్చిమాసియా లో యుద్ధం కారణంగా పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఫలితంగా భయపెడుతున్న ఇంధన కొరత నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఇకపై 5 కిలోల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ను అడ్రస్ ప్రూఫ్ అవసరం లేకుండా కేవలం ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి కొనుగోలు చేయవచ్చని స్పష్టంచేసింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన చేసింది. సమీపంలోని ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల దగ్గర ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందని పెట్రోలియం శాఖ తెలిపింది.అదేవిధంగా దేశంలో పెట్రోల్, డీజిల్ లేదా ఎల్పీజీకి ఎలాంటి కొరత లేదని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. ప్రజలు ఆందోళనచెంది ఇంధనాన్ని అధికంగా కొనుగోలు చేయవద్దని విజ్ఞప్తి





చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రిటైల్ ఔట్‌లెట్లు సాధారణంగా పనిచేస్తున్నాయని, తగినన్ని నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పింది. ముఖ్యంగా వలస కార్మికులు, స్థానిక చిరునామా పత్రాలులేని వారిని దృష్టిలో ఉంచుకుని 5 కేజీల సిలిండర్ నిబంధనను సరళతరం చేసినట్లు అధికారులు వెల్లడించారు. మార్చి 23 నుంచి ఇప్పటివరకు సుమారు 5.7 లక్షల సిలిండర్లను అడ్రస్ ప్రూఫ్ నిబంధన లేకుండా విక్రయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇంధన సరఫరాలో స్థిరత్వాన్ని కొనసాగించడానికి దేశీయ ఎల్పీజీ ఉత్పత్తిని పెంచామని, రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని తెలిపింది. మరోవైపు అక్రమ నిల్వలు, నల్ల బజారును అరికట్టేందుకు నిఘా పెంచామని, ఇటీవల 3,700కు పైగా దాడులు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది

# అమెరికన్ పైలట్‌ను పట్టుకుంటే భారీ నజరానా..

### ఇరాన్ ప్రజలకు స్థానిక ప్రభుత్వం ఆఫర్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

అమెరికాకు చెందిన ఎఫ్-15 యుద్ధ విమానాన్ని ఇరాన్ తమ గగనతలంలో కూల్చిన సంగతి తెలిసిందే. ఈ విమానంలో ఇద్దరు పైలట్లు ఉంటారు. వారిలో ఒకరిని రెస్క్యూ టీమ్స్ రక్షించాయి. మరో పైలట్ తప్పించుకున్నాడు. అతడి ఆచూకీ మాత్రం తెలియడం లేదు. దీంతో ఆ పైలట్ ఆచూకీ కోసం ఇరాన్ దళాలు గాలిస్తున్నాయి. అంతేకాదు, స్థానిక ప్రజలు కూడా పైలట్ కోసం గాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్ ఆర్మీ, స్థానిక ప్రభుత్వాలు భిన్నంగా స్పందించాయి.అమెరికన్ పైలట్ కనిపిస్తే బంధించాలని, లేదా చంపాలని స్థానిక గవర్నర్ సూచించారు. పైలట్‌ను పట్టుకున్నా, చంపినా వారికి భారీ నజరానా అందిస్తామని గవర్నర్ ప్రకటించాడు. మరోవైపు ఇరాన్ ఆర్మీ మాత్రం భిన్నంగా



స్పందించింది. తమకు పైలట్ పట్టుబడితే అతడిని అంతర్జాతీయ చట్టాల ప్రకారం యుద్ధ ఖైదీగా పరిగణించి తగిన గౌరవం అందిస్తామని ఇరాన్ ఆర్మీ ప్రకటించింది. ఈ సందర్భంగా పాకిస్తాన్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం ఎక్స్‌లో కీలక ప్రకటన చేసింది. అమెరికన్లకు ఇరాన్ దళాలకన్నా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చాలా ప్రమాదకరమని ఇరాన్ వ్యాఖ్యానించింది. "ఇరాన్ కస్టడీలో ఉండటం కన్నా డొనాల్డ్ ట్రంప్‌తో ఉండటమే మీ పిల్లలకు చాలా ప్రమాదకరం. అందుకే, ఆ పైలట్ అమెరికా రెస్క్యూ టీమ్స్‌కు పట్టుబడటంకన్నా, ఇరాన్‌కు దొరకాలని కోరుకోండి. ముస్లింలుగా, నాగరికత తెలిసిన ఇరానియన్లుగా బంధీలను ఎలా గౌరవంగా, మర్యాదగా చూసుకోవాలో మాకు తెలుసు" అని ఇరాన్ ప్రకటించింది. అలాగే, దక్షిణాఫ్రికాలోని ఇరాన్ ఎంబసీ కూడా దీనిపై ప్రకటన చేసింది. యుద్ధ ఖైదీలను తాము అమెరికా మిత్రదేశాలైన జియోనిస్టులలాగా చూడబోమని చెప్పింది. అమెరికాలాగా, రాతియుగం నాటి పద్ధతులు కాకుండా, నాగరిక విధానాలు తమకున్నాయని ఇరాన్ తెలిపింది. అమెరికాకు చెందిన రెండు యుద్ధ విమానాల్ని ఇరాన్ శుక్రవారం కూల్చిన సంగతి తెలిసిందే. ఈ ఘటనల్లో ఒక పైలట్ తప్పించుకోగా, ఇంకో పైలట్ జాడ తెలియడం లేదు. అతడి కోసం ఇటు ఇరాన్, అటు అమెరికా కూడా వెతుకుతున్నాయి.

# ఈసీ, కాగ్ స్వతంత్రంగా పనిచేయాలి..

**-సుప్రీంకోర్ట్ జస్టిస్ నాగరత్న స్పష్టీకరణ**

**-రాజకీయ ప్రభావం వాటిపై ఉండరాదు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

భారత ఎన్నికల సంఘం(ఈసీఐ), కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) వంటి రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా పని చేయాలని, వాటి సమగ్రత, ప్రజాస్వామిక పాలనను పరిరక్షించేందుకు వాటిని రాజకీయ ప్రాబల్యం నుంచి దూరంగా ఉంచాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న శనివారం స్పష్టం చేశారు. పాట్నాలోని చాణక్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో 'హక్కులకు అతీతమైన రాజ్యాంగవాదం: నిర్మాణం ఎందుకు ముఖ్యం' అనే అంశంపై జరిగిన స్మారకోపన్యాసంలో మాట్లాడుతూ సాధారణ రాజకీయ ప్రకియ తటస్థతను, జవాబుదారీతనాన్ని కల్పించలేని కీలక రంగాలను పర్యవేక్షించడానికి రాజ్యాంగం ఉద్దేశపూర్వకంగానే ప్రత్యేక సంస్థలను సృష్టించిందని జస్టిస్ నాగరత్న అన్నారు.అటువంటి సంస్థలు రాజకీయ ప్రక్రియల ప్రభావానికి లోను కాకుండా స్వతంత్రంగా పనిచేయడం అత్యంత ముఖ్యమని ఆమె నొక్కి చెప్పారు. రాజ్యాంగంలోని 324 అధికరణ కింద



కేంద్ర ఎన్నికల సంఘం రాజ్యాంగ ప్రాముఖ్యతను ఆమె ప్రముఖంగా ప్రస్తావిస్తూ ఎన్నికలు కేవలం కాలానుగుణ సంఘటనలు మాత్రమే కాదని. అవి రాజకీయ అధికారాన్ని ఏర్పాటు చేసే అసలైన యంత్రాంగమని ఆమె తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై నియంత్రణే ప్రజాస్వామ్యంలో రాజకీయ పోటీ పరిస్థితులను సమర్థవంతంగా నిర్ధారిస్తుందని అన్నారు. టీఎన్ శేషన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ఎన్నికల సమగ్రతను నిర్ధారించే బాధ్యత అప్పగించబడిన అత్యంత ప్రాముఖ్యత కలిగిన రాజ్యాంగ అధికార సంస్థగా ఎన్నికల సంఘాన్ని కోర్టు గుర్తించిందని ఆమె పేర్కొన్నారు. సకాలంలో ఎన్నికలు జరగడం వల్ల ప్రభుత్వాల్లో సులభమైన మార్పులు జరుగుతాయని మన రాజ్యాంగ ప్రజాస్వామ్యం సమర్థవంతంగా నిరూపించిందన్నారు. ఆ ప్రక్రియపై నియంత్రణ అంటే వాస్తవానికి రాజకీయ పోటీ పరిస్థితులపైనే నియంత్రణ కలిగి ఉండటమని జస్టిస్ నాగరత్న తెలిపారు.

**స్వతంత్ర ఆడిట్ అవసరం**

ఆర్టికల్ 148 ప్రకారం కాగ్ రాజ్యాంగపరమైన పాత్ర గురించి కూడా జస్టిస్ నాగరత్న మాట్లాడుతూ ప్రజా వ్యయం అనేది కేవలం ఒక పరిపాలనా విధి మాత్రమే కాదని, అది వనరులను కేటాయించడానికి, ప్రభుత్వ ప్రాధాన్యతలను అమలు చేయడానికి ఉపయోగపడే ఒక యంత్రాంగమని పేర్కొన్నారు. స్వతంత్ర పర్యవేక్షణ లేకపోతే ఆర్థిక నిర్ణయాలు పరిశీలన, జవాబుదారీతనం నుండి తప్పించుకోవచ్చని ఆమె వివరించారు. కాగ్ బాహ్య ఆడిట్‌లను నిర్వహించడం ద్వారా ప్రజావ్యయాన్ని భరించే కార్యనిర్వాహక, శాసన సభలకు సంబంధం లేని ఒక స్వతంత్ర అధికార సంస్థ ద్వారా ఆ వ్యయాన్ని పరిశీలించేలా నిర్ధారిస్తుందని ఆమె చెప్పారు.




# అడివి శేష్ 'డెకాయిట్' ట్రైలర్ విడుదల

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్, అందాల నటి మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన మోస్ట్ అవైటెడ్ రివెంజ్ అండ్ యాక్షన్ డ్రామా 'డెకాయిట్' (ఝుఎశీఊ). ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా థియేట్రికల్ ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఎప్పుడూ థ్రిల్లర్ కథలతో మెప్పించే అడివి శేష్ ఈసారి పూర్తి భిన్నంగా ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. హరి (అడివి శేష్), జూలియట్ (మృణాల్ ఠాకూర్)ల మధ్య గాఢమైన ప్రేమ కథతో మొదలైన ట్రైలర్.. ఆ తర్వాత ఊహించని నమ్మకద్రోహం, జైలు జీవితం, రివెంజ్ డ్రామాగా మారి ఉత్కంఠ రేపుతోంది. ఒక సాధారణ ప్రేమికుడు పరిస్థితుల ప్రభావం వల్ల 'డెకాయిట్'గా ఎలా మారాడనేదే ఈ చిత్ర ప్రధానాంశంగా తెలుస్తోంది. ఈ చిత్రంతో షానీల్ డియో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. బాలీవుడ్ దిగ్గజ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తూ టాలీవుడ్‌లోకి అడుగు పెడుతుండగా వీరితో పాటు ప్రకాష్ రాజ్, అతుల్ కుల్కర్ణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ ఈ భారీ పాన్-ఇండియా చిత్రాన్ని నిర్మిస్తుంది. భీమ్స్ సిసిరోలియో అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచింది.



# రష్మిక ఖాతాలో మరో అరుదైన ఘనత..

పాన్ ఇండియా అగ్ర కథానాయికగా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది రష్మిక మందన్నా. అభిమానులు ముద్దుగా నేషనల్ క్రష్ అంటూ పిలుచుకునే ఈ అమ్మడు ఇటీవలే వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది. చాలా కాలంగా విజయ్ దేవరకొండతో ప్రేమలో ఉన్న రష్మిక.. ఈ ఏడాది ఇరు కుటుంబ సమక్షంలో పెళ్లి చేసుకుంది. ఇప్పుడు రష్మిక తెలుగింటి కోడలు.మరోవైపు ఇటీవలే ఉత్తమ నటిగా గద్దర్ ఫిల్మ్ అవార్డు అందుకుంది రష్మిక. తాజాగా మరో అంతర్జాతీయ ఘనత సొంతం చేసుకున్నారు. జపాన్ వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకమైన క్రంచీరోల్ యానిమే అవార్డుల వేడుకలో వరుసగా రెండోసారి ప్రెజంటర్ గా వ్యవహరించే అరుదైన అవకాశం దక్కించుకుంది. గతంలో 2024లో ఈ వేదికపై మెరిసింది రష్మిక. ఇప్పుడు మరోసారి సందడి చేయనుంది.రెండుసార్లు ఈ గౌరవం పొందిన తొలి భారతీయ సినీ సెలబ్రెటీగా రికార్డు క్రియేట్ చేసింది రష్మిక. యానిమేటెడ్ చిత్రాలు, వెబ్ సిరీస్ లలో ప్రతిభ కనబరిచిన వారికి ఇచ్చే ఈ పురస్కారాల 10వ ఎడిషన్ వేడుక మే 23న టోక్యోలో ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా హాలీవుడ్ ప్రముఖులతో కలిసి ఆమె విజేతలకు అవార్డులను అందజేయనున్నారు.పుష్ప సినిమాలోని శ్రీవల్లి పాత్రతో రష్మికకు జపాన్ లో భారీ క్రేజ్ ఏర్పడింది. ఇంటర్నేషనల్ లెవల్లో రష్మికకు భారీగా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందన్న సంగతి తెలిసిందే. ఇటీవలే యానిమల్, పుష్ప 2, కుబేర, గర్ల్ ఫ్రెండ్, థామా వంటి చిత్రాలతో వరుస హిట్స్ అందుకున్న ఆమె.. ప్రస్తుతం మైసా, రణబాలి చిత్రాల్లో నటిస్తున్నారు.రణబాలి చిత్రంలో మరోసారి విజయ్ దేవరకొండ, రష్మిక జంటగా నటిస్తున్నారు. గతంలో వీరిద్దరి కాంబోలో వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాలు సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి వీరిద్దరి కాంబో రిపీట్ కాబోతుండడంతో రణబాలి చిత్రంపై మరింత ఆసక్తి నెలకొంది. మైసా, రణబాలి సినిమాలు త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

# ఎల్లమ్మ కథకు దేవిశ్రీ అయితేనే సరిపోతాడు
## క్లారిటీ ఇచ్చిన దర్శకుడు బలగం వేణు




'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించ బోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు. సినిమాలో తీసుకునే ప్రతి నిర్ణయం కథకు అనుగుణంగానే ఉంటుంది. 'ఎల్లమ్మ' కథకు ఒక ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్ ఉన్న వ్యక్తి కావాలి. మొదట వేరే నటులను అనుకున్నా? కథ మారుతూ ఉండటంతో దేవి శ్రీ ప్రసాద్ అయితేనే సరిపోతారని భావించాం అని తెలిపారు. కథలోని సహజత్వం , భావోద్వేగాలను ప్రేక్షకులకు బలంగా చేరవేయడానికి దేవి సరైన ఎంపికగా కనిపించారని ఆయన వివరించారు. బలగంతో గ్రామీణ భావోద్వేగాలను అద్భుతంగా చూపించిన వేణు? 'ఎల్లమ్మ'లో కూడా అదే మట్టి వాసనను తెరపై ఆవిష్కరించబోతున్నారు. ఈ సినిమా కూడా ఎమోషనల్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం. సంగీత దర్శకుడిగా ఎనలేని క్రేజ్ సంపాదించిన దేవి శ్రీ ప్రసాద్‌ని నటుడిగా ఎలా చూపిస్తారు? ఆయన పాత్రలో ఎంతవరకు ఒదిగిపోతారు? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలలు ఎప్పుడు అందరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయనే విషయం మనకు తెలిసిందే. ఈ క్రమంలో వేణు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్ ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది.



# కియారా లుక్‌కి ఫిదా అవుతున్న ఫ్యాన్స్

కెరీర్ పీక్స్ మీదున్నప్పుడు పెళ్లి చేసుకోవడం, వెంటనే గర్భం దాల్చడం, కొన్నాళ్లకు మళ్లీ సెట్స్ మీదకు వచ్చేయడం.. మరి ఈ ప్రాసెస్ వాళ్ల ఫిజిక్‌ని ఎఫెక్ట్ చేస్తుందా? గతంలో ఉన్నంత ఫిట్‌గా కనిపిస్తున్నారా? వై నాట్ అంటున్నారు మన నాయికలు. హాయిగా తమ పని తాము చేసుకుపోవడానికి రెడీ అవుతున్నారు. పోస్ట్ ప్రెగ్నెన్సీ రీసెంట్‌గా ఓ అవార్డుల వేడుకకు హాజరయ్యారు కియారా అద్వానీ. మునుపున్నంత ఫిట్‌గా ఉన్న ఆమెని చూసి వావ్ అనకుండా ఉండలేకపోయారు జనాలు. అలా ఎలా సాధ్యం అంటూ ఆరా తీసే వాళ్ల సంఖ్య కూడా చాలానే ఉంది. పాప పుట్టాక ఆడపులిగా మారానంటున్నారు కియారా. కెరీర్ పరంగా తానెప్పుడూ ప్రొఫెషనల్‌గానే ఉంటానని, ఆ ప్లానింగ్ ఇప్పుడు చాలా ఉపయోగపడుతోందన్నారు. సినిమాలు చూడటం, సినిమాల గురించి మాట్లాడటం, షికార్లకెళ్లడం.. ఎందులోనూ మార్పు రాలేదన్నారు. మరింత ఫిట్‌గా ఉండాలన్న ఉత్సాహం వస్తోందన్నారు మిసెస్ మల్హోత్రా. పాప పుట్టార ఆలియా కూడా మునుపటిలాగా మారారు. స్క్రీన్ మీద ఏమాత్రం మార్పు లేకుండా మెప్పించారు ఆలియా. అందుకు ఫిట్‌నెస్ ట్రైనింగ్ చాలా ఉపయోగపడిందని, ఫ్యామిలీ సపోర్ట్ మర్చిపోలేనని చెప్పారు ఆలియా. పాప పుట్టాక ఇంట్లో కాసింత ఎక్కువ సమయాన్ని గడిపిన లేడీ దీపిక పదుకోన్. జీవితం మునుపటిలా లేదన్నారు దీపిక. ప్రపంచం అంతా పాప చుట్టూనే ఉన్నట్టుందని చాలా సార్లు షేర్ చేసుకున్నారు. ప్రస్తుతం దీపికకు మల్టిపుల్ ప్రాజెక్టులు సెట్స్ మీదున్నాయి. మరి వీటితో ఈ బ్యూటీ ఎలా అలరించడానికి సిద్ధమవుతున్నారో లెట్స్ వెయిట్ అండ్ సీ...

# వీరభద్రుడి విశ్వరూపం



తమిళ అగ్ర హీరో సూర్య తాజా తమిళ చిత్రం 'కరుప్పు' తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదల కానుంది. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ప్రకాష్‌బాబు, ఎస్.ఆర్.ప్రభు నిర్మిస్తున్నారు. మే 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం తెలుగు టైటిల్ అనౌన్స్‌మెంట్‌తో పాటు కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో సూర్య భారీ ఖడ్గాన్ని చేతపట్టుకొని పవర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తున్నారు.పేదల పక్షాన పోరాడి వారికి అండగా నిలబడే న్యాయవాదిగా ఈ సినిమాలో సూర్య కనిపించనున్నారు. సామాజిక, ఆధ్యాత్మిక అంశాల కలబోతగా యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. వీరభద్రుడిగా సూర్య విశ్వరూపం ప్రేక్షకులకు గూజ్‌బంప్స్ తెప్పిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: సాయిఅభ్యంకర్, రచన-దర్శకత్వం: ఆర్జే బాలాజీ.